ANDHRA JYOTI, VIJAYAWADA Regd No HV 37

★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16 సంచిక 321 | విజయవాడ మే 26, 1976 బుధవారం | 6 పేజీలు 25 పైసలు

"ఆంధ్రజ్యోతి" చందా రేట్లు

	పేపెంటుద్వారా	పోస్టుద్వారా
1 నెలకు	7-70	8-40
3 ,,	23 10	25-25
6 ,,	46-20	50-50
1 సంవత్సరం	92-40	101-00

విడి ప్రతి : 25 పైసలు ఆదివారం : 30 పైసలు



64 కేంద్ర,రాష్ట్ర శాసనాలకు న్యాయస్థాన పరిశీలన నుంచి రక్షణ : రాజ్యాంగ సవరణకు లోకసభ ఆమోదం

న్యూఢిల్లీ, మే 25— 64 కేంద్ర, రాష్ట్ర శాసనాలను న్యాయస్థాన సమీక్షణకు రక్షణ కల్పించే "ప్రత్యేక ఆర్థిక మండలం" ఏర్పాటును ప్రోత్సహించే తీర్మాన అంశాలను సంబంధించిన యాత్రాంశం ఏదైనా విస్తృతంచేసే రాజ్యాంగ సవరణ బిల్లును లోకసభ నేడు ఆమోదించింది.

బిల్లుపై జరిగిన ఓటింగులో 3:3 వోటు రాగా ప్రతిపాదనలకు ఒక్క వోటు వచ్చింది.

రాజ్యాంగం రెండవ షెడ్యూలులో చేర్చడంద్వారా రాజ్యాంగ రక్షణ కల్పించిన శాసనాలలో భూసంస్కరణల అంశాలు, ఆస్తి నిర్మాణాలు అమలుజరపడానికి, ఆర్థిక నేరాలు చేసేవారిపై చర్యలు తీసుకొనడానికి, పత్రికలను క్రమశిక్షణాబద్ధం చేయడానికి ఉద్దేశించి ఇటీవల చేసిన పెక్కు చట్టాలున్నాయి.

న్యాయశాఖ సహాయ మంత్రి డాక్టర్ వి. ఎ సయ్యద్ మహమ్మద్ మాట్లాడుతూ ఈ విధంగా రక్షణ కల్పించిన శాసనాలన్నీ "అత్యుపయోగకరమైనవి ప్రజా శ్రేయస్సుకు దోహదకరమైనవి" అని అన్నారు.

అవసరమైన ప్రత్యేక మెజారిటీతో బిల్లును వరి అమోదించడంపట్ల సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

బిల్లుపై చర్చలో వాల్మీకి అన్ని విషయాల సభ్యులు, కీలకాలను సంబంధించిన నిబంధనలను భూసంస్కరణలు చట్టాలను రక్షణ కల్పించడాన్ని సమర్థించారు.

భూ సంస్కరణలతో సంబంధంలేని, ఆర్థికతులకర విషయాల, పరిరక్షణ చట్టం వంటివాటిని రాజ్యాంగ 9వ షెడ్యూలులో చేర్చడాన్ని బలపరుస్తూ ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

మోటారు వాహనాల చట్టం రోడ్డు రవాణాను జాతీయం చేయడానికి ఉద్దేశించినవని, దానికి రక్షణ కల్పించడానికి 9వ షెడ్యూలులో చేర్చడం జరుగుతున్నదని "రోడ్డు రవాణా జాతీయకరణ ప్రజా శ్రేయస్సుకుదేశించిన చర్య అని ఆయనఅన్నారు.

(ఈ బిల్లులు రాజ్యాంగం 40 వ సవరణగా పేర్కొనడం జరిగింది.)

ప్రత్యేక ఆర్థిక మండలం

న్యూఢిల్లీ, మే 25— ప్రత్యేకమైన ఆర్థిక మండలంలోని వనరులను వినియోగించడం వర్తమాన దేశాల పురోగతికి అవసరమని స్వాగతించి అమోదించడం జరిగింది నేడు లోకసభలో న్యాయశాఖ సహాయ మంత్రి డాక్టర్ వి. ఎ సయ్యద్ మహ్మద్ ప్రకటించారు.

న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే అస్వస్థత కారణంగా సభకు హాజరు కాలేకపోయినందున ఆయన రాజ్యాంగం 42వ సవరణ బిల్లును చర్చకు ప్రవేశపెడుతూ, రెండవ ప్రపంచయుద్ధం నాటి నుంచి వర్తమాన దేశాలు ప్రత్యేక ఆర్థిక మండలాలు అనుసరించిన ఆర్థిక విధానాలు అవి ఏ మేరకు దేశంలో ఉపయోగపడుతున్నదో తెలిపే ప్రమాణాలలోని కొన్ని ఇది. డీసెల్. ఎలక్ట్రిక్ ఇంజన్లను సంబంధించిన విడి భాగాలను ఈ కోచ్‌లో చూడవచ్చు. వీటిని మనదేశంలో తయారు చేయవలసివుంది ఈ ప్రదర్శనను విజయవాడలో మంగళ, బుధవారాలలో ఏర్పాటు చేశారు

కృష్ణాజిల్లా వెల్వాడంలో 673 గృహాలు దగ్ధం

విజయవాడ మే 25— ఇక్కడికి 25 మైళ్ళ దూరాన కృష్ణాజిల్లా మైలవరం సమితి చెందిన వెల్వాడం గ్రామంలో నిన్న మధ్యాహ్నం పొగ మైన అగ్నిప్రమాదం సంభవించి 15 పెంకుటిళ్ళతో సహా 673 గృహాలు దగ్ధమైపోయాయి

ఎనిమిది గేదెలు ఆవులూడలు మంటలలో చిక్కుపడి చచ్చిపోయాయి

ఇళ్ళలోని ధాన్యం పెద్దఎత్తున బిళ్ళ పంగా బుగ్గిపాలయిపోయాయి

సుమారు 18 లక్షల రూపాయలకు మించి నష్టం వుండి వుండవచ్చునని అధికారులు అంచనా వేస్తున్నారు

సూర్యోదయ సమయం నుంచి అగ్నిమాపక దళం వారు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు విజయవాడ నుంచి కూడా ఫైర్ ఇంజన్ వెళ్ళినది.

డివిజనల్ ఫైర్ ఆఫీసరు, తహసిల్దారు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు ఇతర అధికారులు నిన్న నేడు అక్కడి అగ్ని బాధితులకు సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు

మైలవరం సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కోమటి భాస్కరరావు ఇతర స్థానిక ప్రముఖులు అగ్నిబాధితులకు భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు

ఇంతటి భయంకరమైన పెద్దఅగ్నిప్రమాదం ఈ ప్రాంతంలో మున్నెన్నడు జరగలేదని చెబుతున్నారు.

ప్రసాదంపాడులో

విజయవాడ, మే 25— నేటి ఉదయం సుమారు 11.30 గంటలకు ప్రసాదంపాడులో అగ్నిప్రమాదం జరిగింది ఏడు పూరిళ్ళు దగ్ధమైనాయి. ఆస్తి నష్టం 25 వేలు వుంటుందని అంచనా.

అగ్నిమాపకదళం వెంటనే వెళ్ళి మంటలను అదుపులో పెట్టింది. డి ఎస్ పి శ్రీ రామచంద్రుడు, ఫైర్ సర్వీసు ఆఫీసర్ శ్రీ ఏ మాధవరావు మంటలను అదుపుచేశారు.

సెంట్రల్ గోడౌన్, ఆర్బన్ బాంక్ గిడ్డంగులకు దగ్గరగానే ఈ అగ్నిప్రమాదం జరిగింది. అగ్నిమాపక దళం సకాలంలో వెళ్ళి మంటలను ఆర్పివేయడం వల్ల పెద్ద నష్టం తప్పిపోయింది.

జూలూరుపాడు నాటికే త్రిలహరి

పూనె మే 25— నిన్న సాయంత్రం పటిష్టమైన మేఘం లేకపోయినా నిన్నటి వర్షపాతం ప్రమాణం తక్కువ అయినప్పటికీ ఈ సంవత్సరం నైరుతి రుతుపవనాలు జూన్ ఒకటవ తేదీకి ప్రారంభంకావచ్చునని కేంద్ర వాతావరణ పరిశీలన కేంద్రం డిరెక్టర్ అధికారి ఎన్ సమావార్ విలేకరులకు చెప్పారు.

నిన్న అరుదుగా వచ్చిన వర్షాలు ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతాలకు దగ్గరగా భారతదేశం దక్షిణ తూర్పు ఆగ్నేయ ప్రాంతాలకు వ్యాపించాయి

నైరుతి రుతుపవనాలు సాధారణంగా కేరళలో జూన్ ఒకటవ తేదీకి ప్రారంభమౌతాయి

30 న ఇంటర్ ఫలితాల ప్రకటన

హైదరాబాద్, మే 25—ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షా ఫలితాలు మే 30 వ తేదీన ప్రకటితమౌతాయని నేడిక్కడి అధికార పూర్వకంగా తెలియజేశారు

ఎస్ ఎస్ సి పరీక్షా ఫలితాలు జూన్ మూడవ తేదీన వెలువడగలవని కూడా ఆ ప్రకటన తెల్పుతున్నది.

నిర్మాణ కార్యక్రమాలకు 11 లక్షలమంది బాలబాలికలు —ఎన్. సి. సి. డైరెక్టరు జనరల్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 25—నేషనల్ కెడెట్ కోర్‌లోని పదకొండు లక్షల మంది బాలబాలికలను ఈ రోజులలో ప్రధాన మంత్రి దేశానికి అనుగుణంగా ఇరవైసూత్రాల నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనగలగడానికి సిద్ధం తయారు చేశారు

నేషనల్ కెడెట్‌కోర్ డైరెక్టరు జనరల్ మేజర్ జనరల్ హెచ్ కె క్షేత్రపాల్ నేడు ఇక్కడి తెలుపుతూ చెప్పారు.

వెనుకబడిన ప్రాంతాలలోను, ఇతర ప్రాంతాలలోను కార్యక్రమాలలోను వికలాంగులకు సహాయం పడడానికి అవసరమైన ఉన్న ఉద్యమానికి క్షేత్రపాల్ ఉపయోగిస్తారని ఎత్తుకల వారికి ఆయన చెప్పారు ఈ పనులలో ఎన్ సి సి యూనిట్ దాదాపు రక్షణ దాదాపు చేస్తాయని కూడా ముందుకు వస్తున్నారు.

సాంఘిక సేవా కార్యకలాపాలలో ఇరుదరాడకోసమని ఎన్ సి సి. శిక్షణను సంబంధించిన అంశాలలో కొన్నింటిని మరలా వేయడంద్వారా జరుగుతున్నదని మేజర్ జనరల్ వెల్లడించారు.

క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, శీలం, నాయకత్వ లక్షణాలను అలవరచడానికి వీలుగా నేషనల్ కెడెట్‌కోర్ శిక్షణ కార్యక్రమాన్ని పునర్వ్యవస్థీకరించడం జరిగిందని మేజర్ జనరల్ వివరించారు.

సైన్యానికి పనికివచ్చేవారిని ఎన్ సి సి. అధికారులుగా నియమిస్తున్నారనే భావనను ఆయన తప్పనిసరి మంచి సేవలు చేసినట్టు రికార్డులు వున్న అధికారులను మాత్రమే ఎన్ సి సి కి నియమిస్తున్నారని చెప్పారు

స్వతంత్ర ప్రతిపత్తిగల కంపెనీలుగా మూడు పెద్ద ఉక్కుఫ్యాక్టరీల ఏర్పాటు —పార్లమెంటులో మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ ప్రకటన

న్యూఢిల్లీ మే 25. బిలాయ్ దుర్గాపూర్, దుర్గాపూర్‌లలోని మూడు ఉక్కుఫ్యాక్టరీలు స్వతంత్ర ప్రతిపత్తి గల కంపెనీలుగా ఏర్పాటు అవుతాయి వాటికి వేర్వేరుగా యాజమాన్యం బోర్డులు వుంటాయి.

అవి పూర్తిగా భారత స్టీల్ అథారిటీ అనుబంధ సంస్థలుగా వుంటాయి ఈ విషయాన్ని ఉక్కుశాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడుపార్లమెంటులో ప్రకటించారు దుర్గాపూర్‌లోని అల్లాయ్ స్టీల్ ఫ్యాక్టరీ కూడా స్వతంత్ర ప్రతిపత్తిగల కంపెనీగా వేరే యాజమాన్యం బోర్డుతో ఏర్పాటు అవుతుందనికూడా ఆయన చెప్పారు. అది స్టీల్ అథారిటీకి అనుబంధంగా వుంటుంది

హిందూస్తాన్ స్టీల్ కంపెనీలో వ్యవసాయరీత్యా మార్పులను ఆయనప్రకటించారు

కొత్త కంపెనీల ఏర్పాటుకు, వివిధ ఫ్యాక్టరీల అవసరాలు అప్పుల మార్పిడికి ఆడిట్ అకౌంట్స్ వ్రాతపనికి మైత్రి కంపెనీల చట్టం నిబంధనలకు, అందుకు సంబంధించిన ఇతర చట్టాలకు అనుగుణంగా. అవసరమైన సవరణలు కొంటున్నట్టు శ్రీ యాదవ్ తెలియజేశారు.

ఇటలీదైనా లాభనష్టాలు పూర్తికావలసి వున్నందున అంతర్గతంగా అమ్మకాలు ఎనిని, స్టీల్ అథారిటీకి వెంటనే బదిలీ చేసినట్టు ఆయన చెప్పారు.

శిక్షణ సంస్థ పరిశోధన, అభివృద్ధిసంస్థ యాజమాన్యాన్ని స్టీల్ అథారిటీకి బదిలీ చేయడానికి సంబంధించి అదేవిధమైన చర్య తీసుకుంటున్నట్టు మంత్రి చెప్పారు

కొత్త కంపెనీలు, మూడు కార్యక్రమాలను సమన్వయ పరచడం స్టీల్ అథారిటి కొనసాగిస్తుందని శ్రీ యాదవ్ తెలియచేశారు.

స్వతంత్ర ప్రతిపత్తిగల కంపెనీగా మారిన దూర్గాలా ఉక్కు ఫ్యాక్టరీలో దూర్గాలా బొగ్గు గనులు, ఉక్కు కర్మాగారాలు చేరివుంటుంది.

ఉక్కుఫ్యాక్టరీలకు బొగ్గు సప్లయిచేసే దుర్గా బోకారో, ఎత్తిర్డిలలో బొగ్గును శుద్ధిచేసే సంస్థలను బారాకర్ కోకింగ్ కోల్ కంపెనీకి బదిలీ చేస్తారు, శుద్ధిచేసే సంస్థలు యాజమాన్యం గత సంవత్సరం ఏప్రిల్ ఒకటవతేదీ నుంచి భారత్ కోకింగ్ బొగ్గు సంస్థ క్రింద వుంటాయి

దేశంలో మార్కెటింగ్‌కు ఎగుమతికి వత్తకాలకు మధ్య వున్న హితసమన్వయానికి హామీగా వుండడానికి అంతర్గతంగా అంతర్జాతీయ అమ్మకాలను మార్కెటింగ్‌ను ఒకే కంపెనీ నిర్వహిస్తుంది. దాని ప్రకారం దేశంలో అమ్మకాల బాధ్యతను స్టీల్ అథారిటి ఇండియా నేషనల్ కంపెనీ స్వీకరిస్తుంది లండన్‌లోని హిందూస్తాన్ స్టీల్ కంపెనీ కార్యాలయాన్ని స్టీల్ అథారిటికి బదిలీ చేస్తారు

శ్రీ డాంగే ఆరోగ్య పరిస్థితి

పూనె మే 25— కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఏ డాంగే ఆరోగ్య పరిస్థితి నేటి ఉదయం కొంతమెరుగు పడినట్టు, అందోళన చెందవలసిన అవసరం లేనట్టు కొల్లాపూరు నుంచి ఇక్కడికి టెలిఫోన్ ద్వారా సమాచారం అందింది.

సాంకేతిక పరిజ్ఞానం ఫలితాల విషయంలో అభివృద్ధి చెందిన దేశాల పరికూల వైఖరి —కెనడా నిర్ణయంపై రాజ్యసభలో శ్రీ చవాన్ విమర్శ

న్యూఢిల్లీ, మే 25 — ఇండియాకు అణుశక్తి రంగంలో సహకారాన్ని నిలిపివేయాలని కెనడా ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయం అభివృద్ధి చెందిన దేశాలు సాంకేతిక పరిజ్ఞానం ప్రయోజనాలను తృతీయ ప్రపంచాన అందజేయడానికి ఉత్సుకతతో వున్నట్టుగా వర్తమాన దేశాలను హెచ్చరిక అని పేర్కొంటూ మంత్రి శ్రీ వై బి చవాన్ నేడిక్కడి ఉద్ఘాటించారు

విదేశాంతర్వ్యవహార శాఖ పని తీరు తెన్నులపై రాజ్యసభలో నేడు రెండవరోజు జరిగిన చర్చకు శ్రీ చవాన్ సమాధానం ఇచ్చారు

అణ్వస్త్రాలలో ఇండియాకు విశ్వాసం లేదని శ్రీ చవాన్ పేర్కొంటూ, శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తిని పెంపొందించుకొనడానికి గల హక్కును వదలుకొనబోమని స్పష్టం చేశారు.

ఈ పరిణామాలను తృతీయ ప్రపంచం దేశాలు జాగ్రత్తగా గుర్తించి సాంకేతిక

(మిగతా 4 వ పేజీలో)

స్వచ్ఛందంగా మద్యనిషేధం

వాడి మే 25— ఇక్కడికి 48 కిలోమీటర్ల దూరంలో అహమద్‌నగర్ జిల్లా జవాలెకడ్ లాగా అనే గ్రామంలో ప్రజలు స్వచ్ఛందంగా మద్యనిషేధం విధించుకొన్నారు.

మద్యాన్ని ముట్టబోమని గ్రామ ప్రజలు సామూహికంగా ప్రతిజ్ఞ బూనారు తమపరి గ్రామ సరిహద్దులలో ఎలా మద్యం వుండరాదని వారు ఏర్పరిచారు. మద్యం సీసాలను గ్రామ వీధులలో ఊరేగిస్తూ వాటికి అంత్యయాత్ర జరిపించారు

గ్రామంలోని ఒక ఒక పారా దుకాణాన్ని మూసివేయించారు.

క్రమంగా ఎడారిగా మారుతున్న సాగుభూమి

న్యూఢిల్లీ మే 25— భారతదేశంలో సాగుకులాయకి అయినభూమిలో సుమారు ఒకశాతం ప్రతి సంవత్సరం ఎడారిగా మారుతున్నట్టు అరిక శాస్త్రీయ పరిశోధన సంస్థచేసిన పరిశీలనవల్ల వెల్లడైంది.

దేశంలో సాగుకు లాయకి అయిన మొత్తం 30 03 కోటి హెక్టార్ల భూమిలో 14 6 కోట్ల హెక్టార్ల భూమి కోతపడే ప్రమాదాన్ని ఎదుర్కోవడం గానీ దూరార నీటి పారుదల సౌకర్యం లేక పరిశీలన చర్యలు అవసరంగాని వుండేవి ఆ పరిశీలనలో వెల్లడైంది.

వాతావరణం - అభివృద్ధి చెందిన వర్తమాన దేశాల సమస్యలు అన్న పేరుతో వున్న ఆ పరిశీలనలో అనాలోచితంగా అడవులు కొట్టివేయడం, చెట్లను నాశనం చేయటం, కొండలను బ్రద్దలు కొట్టడం వల్ల కొండల ప్రాంతాలు దెబ్బతిని వాతావరణం విస్ఫోటనం అయ్యే ప్రమాదం ఏర్పడుతున్నదని ఆ పరిశీలనలో తెలియజేశారు.

అడవుల్లో 13 8 కోట్ల హెక్టార్లు ఒకరు పాలు ప్రాంతంలో 80 లక్షల హెక్టార్లు, మొత్తం 6 1 కోట్ల హెక్టార్ల ఆటవీ ప్రాంతంలో రెండు కోట్ల హెక్టార్ల సక్రమ మైన రక్షణ. నీటి పారుదల లేకపోవడం వల్ల అడవిధంగా దెబ్బతింటున్నాయని ఆ పరిశీలనలో పేర్కొన్నారు

మూడు సంవత్సరాల వర్షపాతంవల్ల ఒక ఎకరం భూమిలో సుమారు 2,67 కిలోగ్రాముల సేంద్రియబొగ్గు 228 కిలోగ్రాముల నత్రజని పోగొట్టుకోవచ్చు

అందువల్ల ఇక అడవులు నరికివేయటం ఆపివేయడానికి, సాగు భూములను ఒలంపర్చడానికి, తక్షణం చర్య తీసుకోవకపోతే దేశంలో భూమి ఉత్పాదన శక్తి, ప్రయోజనం మరింత దిగజారుతుందని ఆ పరిశీలనలో అభిప్రాయపడ్డారు

పట్టణ ప్రాంతాలలో లక్షలాది టన్నుల వ్యర్థాలను వాగులు నదులు చివరకు సముద్రాలలోకి విడుదల చేయడం అరికట్టడం అవసరమని కూడా ఆ పరిశీలనలో తెలియజేశారు.

ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ మే 25— ముఖ్యమంత్రి శ్రీ జె వెంగళరావు ఎ ఐ. సి. సి సమావేశంలో పాల్గొనడానికి నేటి ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్ళారు. ఆయనఅక్కడి అయిదురోజులు వుంటారు కేంద్ర నాయకులతో రాష్ట్ర సమస్యలపై చర్చలు జరుపుతారు.

శ్రీ వెంగళరావు మే30వ తేదీన ఇక్కడికి తిరిగి వస్తారు

విజయవాడ-కనకదుర్గా టాకీసులో

27, 28 తారీఖులలో ఉ॥ 10 గం॥ నుండి 11 గం॥ వరకు విద్యార్థి క్లాసుకు మాత్రమే అడ్వాన్సు బుకింగ్ కలదు.

ముక్కంటిదేవునికి కనులవిందుచేసి ఇన్నడు ధన్యుడయాడు...

ఇన్న:- సామీ! ఇగవించి నా కళ్ళతో నువ్వు లోకాన్ని చూసేవు. నీ వలుగుతో నేను నిన్ను చూసేను. నాబతుకు పండింది. పుటక పుట్టినందుకు తరించాను ఖుండ్రీ!

విజయవాడ-అప్సర (ఎ.సి)లో

పై మూడు తారీఖులకు 27, 28 తారీఖులలో ఉ॥ 10 గం॥ నుండి 11 గం॥ వరకు అడ్వాన్సు బుకింగు కలదు.

1976 మే 25వ తేదీన గరిష్ఠ ఉష్ణోగ్రత:

విజయవాడ 110 డిగ్రీలు

గుంటూరు 108 డిగ్రీలు

హైదరాబాద్-20: సోమాజీగూడ పోస్టాఫీసు వద్ద ఉద్యోగ ప్రయత్నం లాఫుగర్ ఫ్యాక్టరీ మేనేజరును కలుసుకోటానికి వచ్చిన ఒక అమ్మాయిని, నలుగురు రౌడీలు తమదు అర్టీసీ తో తీసుకు పోటానికి ప్రయత్నించగా, మోహన్ బాబు అనే యువకుడు కాపాడి షుగర్ ఫ్యాక్టరీ మేనేజర్ గారి ఇంటికి తీసుకు వెళ్ళానని తీసుకు వెళ్ళాడు.

ఆ అమ్మాయి తాటాకు వారు షుగర్ ఫ్యాక్టరీ మేనేజర్ని కలవగా, ఆ అమ్మాయి తనవద్దకు రాలేదని చెప్పాడట. అతను అబద్ధం చెబుతున్నాడో, తీసుకెళ్ళిన మోహన్ బాబు పంచేశాడో, అసలు ఆ అమ్మాయి ఏమైందో తెలియక ఆ అమ్మాయి తాటాకు వారు ఖంగారు పడుతున్నారు.

(ప్రత్యేక వార్త)

1976 మే 26 బుధవారం	1976 మే 27 గురువారం
శ్రీ వికారి సంవత్సర వైశాఖ బ॥ త్రయోదశి: రా॥ 3-23 ఆశ్వని: సా॥ 5-32 మే॥ మే॥ 1-01 మ 2-49 కు తెల 4-16 వరకు	శ్రీ వికారి సంవత్సర వైశాఖ బ॥ చతుర్దశి: తె॥ 5-32 భరణి: రా॥ 3-21 వర్జ్యం: శే. ఉ॥ 6-03 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

స్వయం సమృద్ధి దిశగా....

మన విదేశీ మారకపు ద్రవ్యాన్ని భారీ ఎత్తున హరించివేస్తున్న దిగుమతులలో ముఖ్యమైనది క్రూడ్ ఆయిల్. కడచిన మూడేళ్ళలో ప్రపంచ విపణిలో పెట్రోలియం ఖరీదు విపరీతంగా పెరగడంతో ఏడాదికి సుమారు 1200 కోట్ల రూపాయల మేరకు క్రూడ్‌ఆయిల్ దిగుమతికే ఖర్చు చేయవలసి వస్తున్నది. మన పెట్రోల్ అవసరాలు నానాటికి పెరుగుతున్నందున రానున్న సంవత్సరాలలో ఈ దిగుమతిబిల్లు మరింతగా పెరుగుతుంది. ఇదిగాక, పెట్రోల్ అవసరాలకు అన్యదేశాలమీద ఆధారపడడం ఎంత ఇబ్బంది కలిగించే విషయమో ఇటీవలి అనుభవాలను బట్టి అవగతమైంది. కనుక సాధ్యమైనంత త్వరలో స్వయం సమృద్ధిని, లేదా చాలవరకు స్వావలంబనను సాధించడం తప్పనిసరి.

ఈ పరిస్థితిలో బొంబే హైలో పెట్రోలియం ఉత్పత్తి ప్రారంభమైందని మొన్న వచ్చిన వార్త ఎంతైనా సంతోషం కలిగిస్తుంది. బొంబాయి తీరానికి ఆవల సముద్రగర్భంలో పెట్రోలియం కోసం జరిపిన అన్వేషణ ఫలించి రెండేళ్ళు అయింది. గ్రేందటేమి ఏప్రిల్‌లో ప్రయోగాత్మకంగా ఉత్పత్తిని ప్రారంభించారు. ఇప్పుడు రెండు బావులనుంచి వాస్తవంగా ఉత్పత్తి ప్రారంభమైంది. పెట్రోలియంను కనుగొన్న తర్వాత ఇంత స్వల్పవ్యవధిలోనే వాణిజ్యావసరాల నిమిత్తం ఉత్పత్తిని ప్రారంభించడం ప్రపంచంలోనే అరుదైన సంఘటనగా పేర్కొంటున్నారు. ఇందుకు ఈ మొత్తం కార్యక్రమాన్ని నిర్వహించిన పెట్రోలియం, సహజవాయువుల కమిషన్ సాంకేతిక విధానాలను కొనియాడవలసి వున్నది.

ప్రస్తుతం ఉత్పత్తి ప్రారంభించిన రెండు బావుల నుంచి రోజుకు 4300 బ్యారల్స్ చొప్పున క్రూడ్ ఆయిల్ వస్తున్నది. మరి కొద్ది రోజులలో ఈ ఉత్పత్తి ఎనిమిది వేల బ్యారల్స్‌కు పెరగనున్నది. ఇదికాక మరి మూడు బావులు సిద్ధంగా వున్నాయి. వర్షాకాలంలో మరి రెండు బావులను, ఆ తర్వాత నాలుగైదింటిని త్రవ్వుతారు. మొత్తంపై ఈ ఏడాది ఆఖరికి రోజుకు 40 వేల బ్యారల్స్ చొప్పున బొంబే హైలో పెట్రోలియం ఉత్పత్తి అవుతుంది. ఇది ఏడాదికి 20 లక్షల టన్నుల ఉత్పత్తికి సమానం. 1980-81 నాటికి బొంబే హై పూర్తి ఉత్పత్తి స్థాయిని చేరుకోగలదని, అప్పటికి ఏడాదికి కోటి టన్నుల పెట్రోలియం ఉత్పత్తి కాగలదని శ్రీ మాలవీయ మొన్న రాజ్యసభలో ప్రకటించారు.

బొంబే హైలోనే కాక, మరికొన్నిచోట్ల కూడా సముద్రగర్భంలో పెట్రోలియం కోసం అన్వేషణ జరుగుతున్నది. ఒరిస్సా-బెంగాల్ బేసిన్‌లో, కచ్ బేసిన్‌లో అన్వేషణ ఫలించగల సూచనలు కనబడుతున్నాయి. కావేరి, గోదావరి తీర ప్రాంతాలలో కూడా అన్వేషణకు నిర్ణయం జరిగింది. కొత్తగా మహారాష్ట్ర తీరానికి కొంతదూరంలో బసీన్ అనేచోట పెట్రోలియం, గ్యాస్ నిక్షేపాలున్నట్టు కనుగొనారు. కాగా, దేశంలోపల భూగర్భంలో జరుగుతున్న అన్వేషణలు కూడా ఫలించే సూచనలు కనబడుతున్నాయి.

ఇవన్నీ ఫలించినప్పుడు పెట్రోలియం విషయంలో స్వయం సమృద్ధిసాధన లక్ష్యం నెరవేరడం కష్టంకాబోదు. నిజానికి ఇప్పుడు జరుగుతున్న సమగ్రమైన అన్వేషణ కృషి ఇంతకుముందే ఎప్పుడో ప్రారంభమై వుండవలసింది. దూరదృష్టి లేకపోవడంవల్లనే మనం ఈ విషయంలో చాలా అశ్రద్ధ చేయడం జరిగింది. కొన్నేళ్ళపాటు మందకొడిగా సాగిన అన్వేషణ కృషిని 1973 లో అరబ్ రాజ్యాలు సృష్టించిన పెట్రోలియం సంక్షోభం కారణంగానే తీవ్రం చేయవలసి వచ్చింది ఈ సంక్షోభం నుంచి నేర్చుకున్న గుణపాఠంతో ప్రస్తుతపు కృషిని మరింత తీవ్రంగా కొనసాగించడం అవసరం.

సంగ్రహవార్తలు

తమిళ రాష్ట్రం ఏర్పాటుకు సిరిమావో వైముఖ్యం

కొలంబో, మే 25-తమిళులే అధికంగా వున్న దేశం ఉత్తర ప్రాంతంలో తమిళులకు ప్రత్యేక రాష్ట్రం ఇవ్వడానికి తన ప్రభుత్వం ఎప్పుడు అంగీకరించబోదని శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకే స్పష్టంచేశారు.

ఖలీద్ టెహరాన్ రాక

టెహరాన్, మే 25— ఇరాన్‌లో మొదటి సారిగా పర్యటించే నిమిత్తం సౌదీఅరేబియారాజు ఖలీద్ నిన్న ఇక్కడికు వచ్చారు.

పెట్రోలు ధరలు, పశ్చిమాసియా సంక్షుభిత పరిస్థితిగురించి షాన్ షాతో ఆయన చర్చలు జరుపుతారు.

అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక సంధికి జపాన్ సమ్మతి

టోక్యో, మే 25— అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందానికి జపాన్ పార్లమెంట్ (డియట్) ఆమోదాన్ని తెలిపింది

నిరాయుధీకరణకు అణ్వస్త్రాలు లేని దేశాల భద్రతకు అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించేందుకు తమ దేశం శక్తివంచనలేని కృషిచేస్తుందని విదేశాంగ శాఖ సమావేశ విభాగం డైరెక్టర్ ప్రకటించారు.

లెబనాన్‌కు ఫ్రాన్స్ సైనిక సహాయం

పారిస్, మే 25— లెబనాన్‌కు ఫ్రాన్స్ వైద్యాలను పంపడం సైనిక జోక్యంగాని, బెదరింపు ధోరణులకు పాల్పడుతున్నట్టుకాని కాగలదంటూ వచ్చిన ఆరోపణలను ఫ్రెంచ్ విదేశాంగ మంత్రి ఖండించారు.

ఇరాన్ నౌకాదళం అధిపతి ఇస్లామాబాద్ రాక

న్యూఢిల్లీ, మే 25—ఇరాన్ నౌకా దళాధిపతి వైస్ అడ్మిరల్ కమాలుద్దీన్ ఆదివారం పర్యటనపై నిన్న ఇక్కడకు వచ్చారు.

పాకిస్తాన్ నౌకాదళాధిపతి ఆహ్వానంపై ఆయన వచ్చినట్టు రేడియో పాకిస్తాన్ ప్రకటించింది.

సిరిమావోతో మదాం బిన్ సంప్రతింపులు

కొలంబో, మే 25—దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రి మదాంబిన్ నిన్న ఇక్కడ శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకేతో గంటసేపు చర్చలు జరిపారు.

బొంబే హైనుంచి ట్యాంకర్‌లోకి క్రూడ్ ఆయిల్ విడుదల

బొంబాయి మే 25- రోజుకు సుమారు నాలుగేల బ్యారల్స్ వంతున బొంబే హై బావుల నుంచి క్రూడ్ ఆయిల్‌ను "జవహర్‌లాల్ నెహ్రూ ట్యాంకర్"లోకి పంపుతున్నారు.

బావుల నుంచి ఉత్పత్తి శుక్రవారంనాడు ప్రారంభమైంది.

భారత పెట్రోలు, సహజవాయు సంస్థ అధికార ప్రతినిధి సమాచారం ప్రకారం కార్యక్రమాలన్నీ నిర్ణీత పథకం ప్రకారం జరుగుతున్నాయి.

రానున్న కొద్ది రోజులలో ట్యాంకర్‌లోకి రోజుకు 8000 బ్యారల్స్ వంతున వంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రాజమండ్రిలో వడగాడ్పులు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, మే 25—గత కొద్దిరోజులుగా రాజమండ్రిలో విపరీతమైన వడగాడ్పులు వీస్తున్నాయి. నిన్నటి గరిష్ఠ ఉష్ణోగ్రత 110 డిగ్రీలు. ఉదయం 9 గంటల నుంచి వడగాడ్పులు వీస్తున్నాయి.

గుంటూరులో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, మే 25—వాణిజ్య కేంద్రమయిన గుంటూరు పట్టణంలో వడగాడ్పులు విపరీతంగా వీస్తున్నాయి సుమారు 110 డిగ్రీల ఉష్ణోగ్రత రెండు రోజులుగా వున్నది. మధ్యమధ్య వర్షం చినుకులు పడడం కారణంగా అవిరి గాలుల వేడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

వడదెబ్బకు మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, మే 25—వారం రోజుల క్రితం అకాల వర్షాలు పడడంతో ప్రజలకు కొంత ఉపశమనం కలిగించినా, గత కొద్దిరోజులుగా వడగాడ్పులు తీవ్రంగా వీస్తున్నాయి.

ఆదివారం మార్కెట్ వద్ద మొన్న 45 సంవత్సరాల వయస్సుగల ఒకని శవం కావచ్చింది. అతను వడదెబ్బ వల్ల మరణించినట్టు భావిస్తున్నారు. అతను ఎవరైనది తెలియలేదు

కులూ, మే 25- ఢిల్లీనుంచి కులూకు (కులూ)కు రేపటినుంచి ఇండియన్ ఎయిర్ లైన్సు ఫోకర్ ఫ్రెండ్‌షిప్ విమాన సర్వీసులను తిరిగి ప్రారంభిస్తుంది ఆ విమానాలు వండీపుర్ మీదుగా వెళ్లాయి.

అధికార భాష విషయంలో తొందరపాటు తగునా?

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఎవరికైనా కూడా ఇంకొకరి భాష రుద్దడమంటూ జరగదని మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ యిచ్చిన హామీని పునరుద్ఘాటించడం జరిగింది: హిందీరాష్ట్రేతరులు దాదాపు అందరు ప్రభుత్వం ఇంతటి సర్వజనామోదకరమైన విధానాన్ని అవలంబిస్తున్నందుకు హర్షించారు. ఈ వాగ్దానం చేసిన కొద్దిరోజులలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ హిందీ భాషావాదుల నుద్దేశించి బిహార్‌లోని దేవఘర్ హిందీ విద్యాపీఠ్ వేదికలో ఇలా ఉపన్యసించారు: "హిందీ భాషాభిమానులు ఎంత త్వరలో వీలయితే అంతత్వరలో ఇంగ్లీషుస్థానంలో ప్రాంతీయభాషలను ప్రవేశపెట్టాలన్న నినాదాన్ని లేవదీయాలి, ఇలా చేసినట్లయితే అంతర్ రాష్ట్ర భాషగా, అంటే 'లింక్ లాంగ్వేజి'గా త్వరలోనే అన్నిరాష్ట్రాలు హిందీ భాషను ఆమోదించి తీరవలసిన పరిస్థితి ఏర్పడుతుంది"

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఇన్నాళ్ళుగా హిందీ భాషాభిమానులు పైకి అనకుండా కార్యరూపంలో సాధించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని విస్పష్టంగా పైకి వెలిబుచ్చారు. భారత ప్రధాని యిచ్చిన హామీకి, శ్రీ జగ్‌జీవన్‌రామ్ యిచ్చిన వివరణకి పొంతన కుదరడం లేదు. జటిలమైన సమస్యను ఎంతో నేర్పుతో, అందరికీ ఆమోదయోగ్యమైన పద్ధతిలో పరిష్కరించడానికి ప్రధాని ఒక ప్రక్క ప్రయత్నం చేస్తుంటే, మరొక ప్రక్క ఇటువంటి వివరణలు చేయడం ప్రధాని కృషికి దోహదకరం కాదు శ్రీమతి ఇందిరా గాంధి అన్నట్టు హిందీ భాషావాదుల తొందరపాటువల్ల ఎక్కువ హాని జరిగి సమస్యా పరిష్కారం మరింత కష్టసాధ్యమైపోతుంది.

మతోన్మాదం కంటె భాషోన్మాదం భయంకరమైంది. బంగ్లాదేశ్ అవతరణతో ఇది సుస్పష్టమైనది. అందువల్ల చాలా దూరదృష్టితో, సమర్థతతో, నేర్పుతో సాధించవలసిన సమస్య ఇది. ప్రాంతీయ భావాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి, ఇంగ్లీషును క్రమేణా తొలగించాలన్న నినాదాన్ని హిందీ భాషేతరులు "ఇది దొడ్డిదారిని హిందీని రాష్ట్ర భాషగా చేయడానికి జరుగుతున్న ప్రయత్న మే"నని అనుమానిస్తున్న సమయంలో ఇటువంటి వివరణలు చేయడం మంచిది కాదు

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశం ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. అన్నిటిని ఏదో విధంగా పరిష్కరించుకుంటూనే వస్తున్నాము. దేశ విభజనవల్ల ఉత్పన్నమైన సమస్య కంటె జటిలమయినదా ఇది? అయినా, ఎందువల్లనో ఇది ఇప్పటికీ ఒక సమస్యగానే వుండిపోయింది కారణం, నెహ్రూవంటి ఎంతో దూరదృష్టి గల నాయకులు తొందరపాటులో కాక, చాలా జాగ్రత్తగా అందరిని కలిసి కట్టుగా తీసుకు వెళ్ళగల పరిష్కార మార్గం కోసం ఎంతకాలమైనా సరే వేచివుండడం మంచిదని భావించడమే.

ఇంగ్లీషు అంతర్జాతీయ భాష మన జాతి పురోగతికి ఇది ఎంతైనా అవసరం దేశ సమైక్యతకు కూడా ఇది చాలా పురస్కరించింది వీటన్నిటిలో ఎంత సత్యం వున్నా ఎప్పటికీ కూడా ఇంగ్లీషు ఇలా వుండవలసిందే. దీని స్థానంలో ఏ భాషా కూడా "లింక్ లాంగ్వేజ్" కాజాలదని. కాకూడదని ఎప్పుడు అనకు అనలు స్వాతంత్ర్య పోరాటం జరిగే రోజులలో హిందీ రాష్ట్ర భాషగా అన్ని రాష్ట్రాలవారు ఆమోదించారుకదా దక్షిణాది రాష్ట్రాలలో హిందీ ప్రచారానికి జరిగిన కృషి గుర్తున్నవారు రాష్ట్ర భాష విషయం ఇప్పుడు ఎందుకు సమస్య అయికూర్చుంటా అని ఆశ్చర్యపోక తప్పదు హిందీ భాష. స్వాతంత్ర్య పోరాటం చెట్టాపట్టాలు వేసుకుని ముందుకు సాగిపోయిన రోజులవి.

స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే హిందీని రాష్ట్ర భాషగా ప్రవేశపెట్టివుంటే, అప్పటి వాతావరణంలో అందిరు ఏకగ్రీవంగా ఆమోదించి. ఏ ఒడిదుడుకులూ లేకుండావుండేది ఈనాడు ఒక సమస్య అయి కూర్చుని వుండేది కాదుకదా! అప్పుడున్న అవకాశాన్ని చేజేతులా మనం విడుచుకున్నాం. ఈనాడు బాధపడవలసివచ్చింది," అని అనుటనే వారు లేకపోలేదు.

మనవిద్యారంగం

కాని దేశ కాల పరిస్థితుల ప్రభావం వల్ల రాజాజీ వంటి నాయకులే వ్యతిరేకించడం జరిగింది.

ఇదంతా గత చరిత్ర. జరిగిపోయిన దాన్ని గురించి విచారించడం అవివేకం అవి. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుచేయడం ఎంతటి పొరపాటో అనతి కాలంలోనే తెలుసుకున్నా, ఎన్నో కష్టనష్టాలకు దేశాన్ని గురిచేసినా, ఇప్పుడు దాన్ని గురించి చేయగలిగిందేదీలేదు వివేకవంతులు చేయవలసింది ప్రస్తుత కర్తవ్యం ఆలోచించడం.

మన విద్యావిధానంలో త్రిభాషా సూత్రాన్ని ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది ఇది అమలు జరపడానికి కూడా ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి పనగ్రహ్యరిగా ఇంకా అమలుజరపకుండా వున్న రాష్ట్రాలు కూడా ఇంక ఆలస్యపరకుండా చేయక తగిన చర్యలు తీసుకోవడం మంచిది. దేశంలో ఆత్యయిక పరిస్థితి ప్రవేశపెట్టిన తరువాత ఏర్పడ్డ క్రమశిక్షణాపూరితమైన వాతావరణం సరిగా వినియోగించుకుని ఎదురైతే ఈ సమస్యనుకలమైనైత్తనివ్వకుండా చూడడం ప్రభుత్వం చేయవలసిన పని హిందీ భాషేతరుల దృక్పథంలో మార్పు రావడం ఎంత అవసరమో, హిందీ భాషావాదులలో కూడా ఓర్పు సహనం రావడం అంత అవసరం. హిందీ రాష్ట్రేతరులు హిందీభాషను నేర్చుకుంటున్నట్టుగానే హిందీ రాష్ట్రాలలో వారుకూడా ఇతర భాషలను తప్పనిసరిగా నేర్చుకునేట్టుగా చేయాలి

ఈ సందర్భంలోనే ఒక మాట. పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులనుకూడా ప్రాంతీయ భాషలోనే నిర్వహించాలన్న విషయంలో తొందరపాటుతగదు ఎప్పటికైనా ఈ మార్పులు రావలసిందే. ఎవరు కాదనరు. కాని ప్రస్తుతం మన భాషలు ఇంకా అస్థాయికి రాలేదు వాటిని పటిష్ఠంచేసి చేయవలసిన అన్ని ఏర్పాటు సమకూరేవరకు ఆగడం మంచిది. దీనితోపాటే ఇంగ్లీషు భాషా ప్రమాణాన్ని కూడా పెంపొందించడానికి తగిన కట్టుదిట్టాలు చేయడం కూడా ఎంతైనా అవసరం లేకపోతే, అటువంటి రాష్ట్రాలు చేతస్థాయిలో వెనుకబడి పోవలసివస్తుంది.

—శ్రీ అండవిల్లి సత్యనారాయణ.

చిత్రసీమ

విధి ఒక విషవలయం

జీవితం అన్న చిత్రమైనది మలుపులేని బాటలో ప్రయాణంచేసే మానవుడు విధి విదిలిన విషవలయంలో చిక్కుకొనకతప్పదు. ఆ వలయంలో జీవితపు విలువలను తెలుసుకొని ముందుకు సాగినవాడే మనిషి మనిషిగా నిలబడగలడు. సంతలవ దర్శకుడు దాసరి నారాయణరావు దర్శకత్వంలో ఈ ఇతివృత్తం ఆధారంగా అరుణా ఆర్ట్ పిక్చర్స్ సంస్థ నిర్మించిన "ముద్దబంతి పువ్వు" చిత్రం ఈ నెల 28వ విడుదల కాబోతున్నది

గతంలో "శారద", "రామయతండ్రి" వంటి చిత్రా

"ముద్దబంతి పువ్వు" లో ఈశ్వరరావు, సత్యనారాయణ

లలో మహోన్నతమైన పాత్రలు దరించి ప్రేక్షక హృదయాలలో "పట శేఖర"గా శాశ్వత స్థానం సంపాదించుకున్న సత్యనారాయణ పట జీవితంలో ఈచిత్రం మరొక మైలురాయి కాగలదు ఇంకా మురళీమోహన్ ఈశ్వరరావు మోహన్‌బాబు అల్లు రామలింగయ్య మాడా. జయచిత్ర విజయలలిత మున్నగువారలు పండించిన ఈ చిత్రానికి రమేష్‌నాయుడు సంగీతం, కె ఎస్. మణి ఛాయాగ్రహణం సమకూర్చారు.

హర్షాపిక్చర్స్‌ద్వారా విడుదలకావున్న ఈ చిత్రాన్ని పోటు శ్రీరాములు నిర్మాణంలో ఆర్. సుబ్బారావు, ఎం. జగన్మోహనరావు నిర్మించారు

—మిక్కిలినేని జగదీష్‌బాబు

జనవాక్కం

బ్యాంకులలో విద్యుచ్ఛక్తి బిల్లుల చెల్లింపు పద్ధతి

విద్యుచ్ఛక్తి శాఖవారు ఈ నెలనుంచి కరెంటు బిల్లులు తమ బిల్లు కలెక్టర్లకు బదులు ఆంధ్ర బ్యాంకులో చెల్లించే పద్ధతిని ప్రవేశపెట్టారు. ఈ మార్పు వల్లనలన చెల్లించేవారికి అసౌకర్యంగా, కష్టంగా వున్నది

బ్యాంకివద్ద బిల్లుల పైకం స్వీకరించే పని మందకొడిగా జరగడంవలన ఎన్నులను కట్టేవాడు గంటల తరబడి "క్యూ"లో నిలవవలసివస్తున్నది. కొంతమంది పన్నులను కట్టకుండానే తిరిగి వెళ్ళిపోవలసి వస్తున్నది. బ్యాంకివారు తమ హామీలు బ్యాంకింగ్ పనులే తెలుసక తమకు వీలు అయినంతమందిదగ్గరమాత్రమే పన్నులను స్వీకరించి ప్రైమ్ అయిపోయింది, రేపు రండి" అని అంటున్నారు. చాలమంది పన్నులను చెల్లింపడానికి మూడు-నాలుగు రోజులపాటు బ్యాంకివద్దకు తిరగవలసి వస్తున్నది.

తమకు ఇచ్చిన బిల్లుల లాబాకు నోటీసులు ఎవరైనా పోగొట్టుకొంటే, బిల్లు కలెక్టర్లకు తమ సర్వీసు నెంబరు చెబితే లిస్టు చూసి కట్టవలసిన డబ్బును వసూలుచేసి రసీదులు ఇచ్చేవారు. ఇప్పుడు బ్యాంకివారు అటువంటి వారి పన్నులను కట్టకోకుండా తిరస్కరిస్తున్నారు అలా తిరస్కృతులయినవారు తమ విద్యుచ్ఛక్తి బిల్లులను ఎవరికి చెల్లింపవలెనో, ఎంత చెల్లింపవలెనో తెలియక లంబోదర చెందుతున్నారు.

విద్యుచ్ఛక్తి బిల్లులను బ్యాంకులవద్ద చెల్లించే పద్ధతిని వెంటనే రద్దుచేసి లోగడి వలెనే బిల్లు కలెక్టర్ల వద్ద చెల్లించే ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను.

ఎం.ఎస్ చౌదరి,
మండపేట తూర్పుగోదావరి

చేనేత పరిశ్రమలో మరల సంక్షోభం

కడచిన పిఛ్రవరిలో ప్రాథమిక సంఘాల వద్దనుంచి కేంద్ర చేనేత సహకార సంస్థలు ప్రొక్యూర్ మెంటు జరిపిన తరువాత, తిరిగి ప్రొక్యూర్ మెంటు చేయలేదు. వస్త్ర నిల్వలు పెరుగుదల కారణంగా ప్రాథమిక చేనేత సహకార సంఘాలు తీవ్రమైన సంక్షోభంలో మునిగి వాటి సభ్యులను పనిని కల్పించలేని నిస్సహాయ స్థితిలో వత్తిడిమధ్య వున్నాయి. ఈ సంక్షోభంనుంచి సొసైటీలను కాపాడేందుకు త్వరితగతిని కేంద్ర సంస్థలచేత ప్రొక్యూర్ మెంటు జరిపించాలి.

కేంద్ర సంస్థలు ప్రాంతీయేతర ప్రొక్యూర్ మెంట్లను చేయరాదనే విషయాన్ని వెంటనే తొలగించాలి ప్రాథమిక సంఘాల వస్త్ర నిల్వలను తరిగేటు చేయడానికి రాష్ట్రంలో మూడు కేంద్ర సంస్థలకు ప్రభుత్వం పెద్ద మొత్తాలలో బుణాలను మంజూరుచేయాలి.

ప్రస్తుత గందరగోళ పరిస్థితితో ప్రాథమిక సంఘాల ఉనికి, మనుగడ పూర్తిగా విన్నాభిన్నం కాగలదని సర్వత్రా ఆందోళన వ్యాపించినది ఇట్టి క్లిష్ట పరిస్థితులలో ప్రభుత్వం తక్షణ చర్యలను తీసికోవడం ద్వారా, అత్యంతకరమైన ఆదేశాలను రద్దుపరచి రాష్ట్రంలోని మూడు కేంద్ర చేనేత సహకార సంస్థలవారు అన్ని ప్రాథమిక సంఘాల నుంచి ప్రొక్యూర్ మెంటు జరిపించే ఉత్తర్వులను జారీచేయవలెనని, ప్రాథమిక సంఘాలలోకల వస్త్ర నిల్వల ధరల ప్రమాణానికి అనుగుణ్యమైన ప్రాతిపదికలో కేంద్ర సంస్థలకు పెద్దమొత్తాల బుణాలను మంజూరుచేయవలెనని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను

అల్లిక కార్మికుల సంఘం కార్యదర్శి,
ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘం

కవితలో, తెలుగులో శిక్షణ తరగతులు

ఏప్రిల్ సాహితి వై. ఎం. సి ఏ. ఆధ్వర్యాన వచ్చేనెల మొదటివారంనుంచి యువ రచయితలకు కవితలో, తెలుగు రాని వారికి తెలుగులో శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు తరగతులు సాయంత్రం ఆరు గంటలకు వై ఎం సి ఏ లో జరుగుతాయి పోటూరి సాంబశివరావు,

డైరెక్టరు సాహితీ విద్యాలయం 208, న్యూ బోయి గూడ, సికింద్రాబాద్.

బుణాల చెల్లింపులో పేద దేశాలకు వెసులుబాటు సమస్య

—సంప్రతింపుల నిమిత్తం కమిటీ ఏర్పాటు

జైరోబీ, మే 25—కీలక సమస్యలైన బుణాల చెల్లింపులో వెసులుబాటు, ఉత్పత్తుల విషయమై సంప్రతింపులు జరిపే నిమిత్తం 38 మంది సభ్యులతో అంక్టాడ్ సభ కమిటీని నియమించింది నిన్న అర్ధరాత్రి జరిపిన ప్లీనరీ సమావేశంలో ఈ ఉన్నతాధికార సంఘం నియామకం జరిగింది.

స్థానిక కాలమానం ప్రకారం ఈ సభ అర్ధరాత్రి ఒంటిగంటతో ముగిసింది. ఈ సమస్యలపై సంప్రతింపుల సంఘాలు ఇంతవరకు పరిష్కారం కనుగొనలేక వివాదం కాగా ప్లీనరీ సమావేశంలో కమిటీ ఏర్పాటుపై సమీక్ష జరిగింది,

ప్లీనరీ సభ నియమించిన కమిటీలో వర్తమాన దేశాల నుంచి 15 సంపన్న దేశాల నుంచి 10 మంది, సోషలిస్టు దేశాల నుంచి అయిదుగురు, చైనా నుంచి ఒకరు ప్రాంతీయ సంఘాల నుంచి ఆరుగురు సమన్వయకర్తలకు ప్రాతినిధ్యం వుంటుంది మహాసభ ప్రెసిడెంట్ ఈ కమిటికి నాయకత్వం వహిస్తారు.

వర్ధమాన దేశాల అసంతృప్తి

మూడు వారాలపాటు చర్చలు జరిగినా కూడా సమస్యల పరిష్కారంలో అంక్టాడ్ సభ పురోగమించడంకుదుటు వర్తమాన దేశాలు లక్ష్యాన్ని, అసంతృప్తిని వ్యక్తం చేయడంతో మహాసభ కీలక మైన తుది దశకు చేరింది

కనీస ఉత్పత్తుల ఏకీకృత కార్యక్రమాన్ని రూపొందించాలన్న ప్రతిపాదనను నిరుపేద దేశాలన్నింటికి ఎట్టి వ్యత్యాసం చూపకుండా బుణాల చెల్లింపులో వెసులుబాటు కల్పించాలన్న ప్రతిపాదనను అమెరికా పశ్చిమ జర్మనీ జపాన్‌లు ప్రతిఘటించిన పలితంగా ప్రతిష్టంభన ఏర్పడినదని వర్తమానదేశాలు ఆరోపించాయి.

పేరు పెటకుండా "గ్రూప్-77" ప్రతినిధి అదేశాలను విమర్శించారు.

సరకుల నిల్వలకు సంపన్న దేశాల సుముఖత

సరకుల నిల్వలకై సంయుక్తంగా పెట్టుబడులు పెట్టాలన్న ప్రతిపాదనకు సంపన్న దేశాలు సన్నిహితమైనాయి. అయితే సమష్టి నిధి సమీకరణకు మాత్రం సుముఖంగాలేవు.

'బి' గ్రూప్‌లో ఇండియా ప్రతినిధులకు సభ్యత్వంవుంది. సమష్టి నిధి సమీకరణ, కనీస ఉత్పత్తుల ఏకీకృత కార్యక్రమం ప్రతిపాదన ఆచరణసాధ్యం కావడానికి సత్య దేశాలు అంగీకరించవలసివుంది. ఈ అంగీకారం పొందడానికి భారత ప్రతినిధివర్గం ఇంకా ప్రయత్నిస్తూనే వున్నది.

ఉత్పత్తుల విషయంలో అంక్టాడ్‌దేశాల మధ్య ఒప్పందాలు కుదరడానికి ప్రోత్సాహక చర్యగా సమష్టినిధిని సమకూర్చే నిమిత్తం వర్తమాన దేశాలు ఆదరణాత్మకమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు ఉన్నతస్థాయి అధికారి ఒకరు నిన్న ప్రకటించారు

అంక్టాడ్ సభ నిర్ణయాలు ఎలా వున్నా కూడా నిధి సమీకరణ జరిగితీరుతుందని ఆయన అన్నారు

నిధికి నిరాధారాలు ఇవ్వడానికి మరి ఎని మిదిదేశాలు నిర్ణయాన్ని ప్రకటించాయి.

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మే 25—మనీలా సభ నిర్ణయాలకు విరుద్ధంగా తాను అంక్టాడ్ సభలో ప్రసంగించలేదని వాణిజ్య శాఖ మంత్రి శ్రీ డి. ఎ. తర్కోపాధ్యాయ నేడు లోక్‌సభలో ప్రకటించారు

ప్రశ్నోత్తరాల సమయంలో కమ్యూనిస్టు సభ్యుని ఆరోపణను ఖండిస్తూ తాను అంక్టాడ్ సభలో చేసిన ప్రసంగం మనీలా సభ నిర్ణయాలకు అనుగుణంగానే వున్నదని, కినింజర్ తన ప్రసంగంలో వ్యక్తం చేసిన భావాలనే తాను సమర్థించినట్టు వచ్చిన ఆరోపణలు నిరాధారమైనవని కల్పితాలని ఆయన స్పష్టం చేశారు

కినింజర్ ప్రసంగంలో దేనిని తాను మెచ్చుకోలేదని ఆయన అన్నారు.

రైల్వేల ఆధునికీకరణలో సూడాన్‌కు సహాయం

—ఉపమంత్రి శ్రీ ఖురేషి ప్రకటన

న్యూఢిల్లీ మే 25— రైల్వే పరికరాలను తయారుచేయడానికి, రైల్వేల పనిని సమాంతరంగా మార్చివేసేందుకు ఉపయోగపడే పద్ధుపాపులను నెలకొల్పడానికి అవసరమయిన ఆధునిక సాంకేతిక పద్ధతులను సూడాన్‌కు అందజేస్తామని భారత దేశం అన్నది

సూడాన్ రైల్వే ఇంజనీర్లకు పూర్తి శిక్షణ సౌకర్యాలు, ఆదేశం విద్యార్థులకు ఉన్నత విద్యా శిక్షణ సౌకర్యాలు కల్పించగలమని కూడా ఇండియా తెలియజేసినట్టు రైల్వే ఉప మంత్రి శ్రీ ఖురేషి వెల్లడించారు.

దేశంలోని రైల్వేవ్యవస్థలను చూచేనిమిత్తం సూడాన్ రైల్వే శాఖ మంత్రి ఇటీవల ఇండియాలో పర్యటించినప్పుడు ఆయనకు ఈ హామీలను అందజేయడం జరిగింది

ఇండియా పెనుకబడిన దేశమని తనకు తప్పుగా చెప్పారని, కాని, పెరంబూరులోని ఇంటెగ్రేటెడ్ కోచ్ ఫ్యాక్టరీ, వారణాసిలోని డీజిల్ ఇంజన్ వర్క్‌షాప్‌ల సముదాయాన్ని చూసిన తర్వాత రైల్వేలకు సంబంధించిన సాంకేతిక నైపుణ్యం రంగంలో ఇండియా సాధించిన అభివృద్ధి తనకు చాల ఆనందం కలిగించిందని శ్రీ ఖురేషికి, సూడాన్ రైల్వే శాఖ మంత్రి చెప్పారు.

శ్రీమతి

—బాలి





విజ్ఞాన విశేషాలు

అంగారక యాత్రలో "వైకింగ్-1" చరమాంకం

అంగారక గ్రహం మీద దిగడానికి వెళుతున్న అమెరికన్ "వైకింగ్-1" వ్యోమనౌక తన సుదీర్ఘ యాత్రలో అతిముఖ్యమైన చరమాంకంలో ప్రవేశించింది. జూన్ 19న ఈ వ్యోమనౌక అంగారక గ్రహం చుట్టూ ప్రదక్షిణలు ప్రారంభిస్తుంది. జులై 4వ ఇది ఆ గ్రహం మీద దిగవలసి వున్నది.

ఆ విధంగా సౌర కుటుంబంలో దిగి, దానిని పరిశీలించే మొదటి వ్యోమనౌకగా ఇది ప్రయ

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ హైదరాబాద్-ఆం.ప్ర.

నోటీసు

దిగువ తెలియపర్చబడిన అంశములు అమలుపరచుటకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యొక్క షేర్ హోల్డర్లు 20వ వార్షిక సర్వసభ్య సమావేశము. చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్ ఆం.ప్ర. కార్యాలయమునందు 26-6-1976 తేదీ ఉదయం గం. 11-00 లకు జరుగనున్నది ఇందు మూలముగా తెలియచేయడమైనది.

1. ఈ వ్యవధిలో కార్పొరేషన్ యొక్క పని తీరుపై డైరెక్టర్ల రిపోర్టు వారి వివేచనతోపాటు 31-3-1976 తేదీ నాటికి బాలన్స్ షీట్ మరియు 31-3-1976 తేదీకి అంకితమయ్యే సంవత్సరమునకుగాను లాభ నష్టముల అకౌంట్ యదిని పరిశీలించుట.
2. షెడ్యూల్డ్ బ్యాంకులు మరియు రోజువారీ బ్యాంకులు, లేక ఇన్సూరెన్సు కంపెనీలు, ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు మరియు యితర ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సుకు ప్రాంతీయధ్యానవహిస్తున్న శ్రీ కె వి వైశ్యశ్రీ రాజీనామా కారణంగా ఖాళీ అయిన రాజువల్ బోర్డులో స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ శాసనం యొక్క సెక్షన్ 14 (2) లో ఉపబంధము సెక్షన్ 10 (డి) క్రింద ఒక డైరెక్టర్‌ను ఎన్నుకొనుటకు.
3. చైర్మన్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడే యితర విషయములు

బోర్డు వారి ఆజ్ఞతో

డి. శంకర సుబ్రహ్మణ్యం
I. A S
మేనేజింగ్ డైరెక్టరు
ఆంధ్రప్రదేశ్ స్టేట్
ఫైనాన్షియల్ కార్పొరేషన్
6-9-194, చిరాగ్ అలీ లేన్
హైదరాబాద్-500 001.
(ఆం. ప్ర)

తేది 13-5-1976

గమనిక: కార్పొరేషన్ యొక్క షేర్ బ్రాన్సులలో పుస్తకములు 12-6-1976 నుండి 26-6-1976 (రెండు రోజులు కలుపుకొని) మూసివుంచబడును. 31-3-1976 న అంకితమయ్యే సంవత్సరమునకు డివిడెండ్ వారంట్లు 26-6-1976 నాటి తర్వాత షేర్ హోల్డర్లకు వారి చిరునామాలకు పంపబడును. చిరునామాలలో మార్పులు లేదా మరేదైనా పుస్తకములో వెంటనే కార్పొరేషనుకు తెలియచేయవలసినదిగా షేర్ హోల్డర్లను కోరడమైనది.

వర్గీకృత ప్రకటనలు

టెండరు నోటీసు

పిప్పర గ్రామ పంచాయితీ

తాడేపల్లి గూడెం తాలూకా పిప్పర గ్రామ పంచాయితీ పరిధిలో రు.28,400-00లు ఎస్టిమేట్ విలువగలిగిన రోడ్లు కల్వర్టు నిర్మాణం మరియు ఆఫీసు భవనమును పూర్తి అంతస్తు వేయు పనులు సరిగా పనులు నిర్వహించుటకుగాను యీ దిగువ సంతకము చేసిన వారి అనుమతి బొందిన సదరు యెడ్డు గారు తేది 3-6-1976వ తేదీ సాయంకాలము గం. 4-00వ వరకు టెండర్లు తీసుకొని అదే రోజు గం. 4-30 లకు అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఎస్టిమేట్ విలువపై 5% ధరావతు చెల్లించి టెండర్లు దాఖలు చేసుకొనవలెను. ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును

(సం) ఇ. లక్ష్మయ్య
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

ఖమ్మం మునిసిపాలిటీ.

Roc. No 69/81/76 22-5-76

1976-77 సంవత్సరమునకు దిగువ చూపబడిన వాహనగ్రి సప్లయి చేయుటకు గాను సీలుచేసిన టెండర్లుదిగువన సంతకము చేసినవారికి తేది 7-6-1976 నేడు సాయంత్రము 4-00 గంటల వరకు చేరునట్లు కోరబడుచున్నవి. అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు అప్పటికి హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును.

1. కొబ్బరి నూనె మరియు బాదుపప్పులు (టెండరువిలువ) ధరావతు రు 200-00
2. పెట్రోలు లయిల్స్ వగైరా (టెండరువిలువ) ధరావతు రు 200-00
3. ప్రదేశం వనులు 1976-77 సంవత్సరానికు ధరావతు రు. 100-00

ఇతర వివరములు కమిటీవారి అండర్ సెక్రటరీ ఆఫీసు ఖమ్మం మునిసిపాలిటీ కార్యాలయము పనివేళలు ఏ రోజునైనా కార్యాలయము పనివేళలు గంటలలో పొందవచ్చును.

మాసిలామణి (బి కాం)
కమిషనరు & స్పెషల్ ఆఫీసరు.

"రైతులకు బ్యాంకులు తక్కువ వడ్డీకి ఋణాలివ్వాలి"

—ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, మే 25—సన్నకారు రైతులకు, బలహీన వర్గాలకు సులభ వాయిదాలపై సేవ చేయగలవన్న ఉద్దేశంతోనే 1969లో బ్యాంకులను జాతీయం చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి పేర్కొన్నారు.

ఇక్కడికి దాదాపు నూరు కిలోమీటర్ల దూరంలో వున్న ఆదోనిలో ప్రైవేట్ బ్యాంకు 99వ శాఖను శ్రీ రంగారెడ్డి మొన్న ప్రారంభోత్సవంచేస్తూ, బ్యాంకుల జాతీయకరణ తర్వాత బ్యాంకుల శాఖలు దేశంలో విపరీతంగా పెరిగాయని అన్నారు. 1969 జూన్ ఆఖరునాటికి దేశంలో 8262 శాఖలు వుండగా, 1975 జూన్ ఆఖరు నాటికి వాటి సంఖ్య 18733 కి పెరిగిందని ఆయన వివరించారు.

బ్యాంకులను జాతీయం చేసినప్పుడు ప్రతి 65 వేలమందికి ఒకటి చొప్పున వుండగా ఈనాడు ప్రతి 29 వేలమందికి ఒక బ్రాంచి కలదని ఆయన పేర్కొన్నారు. 1969 జూన్ నాటికి గ్రామీణప్రాంతాలలో 1832 శాఖలు వుండగా, 1975 జూన్ ఆఖరు నాటికి వాటి సంఖ్య 6305కు పెరిగిందని ఆర్థికమంత్రి తెలియజేశారు.

బ్యాంకుల డిపాజిట్లు 1974 డిసెంబరు ఆఖరు నాటికి 11587 కోట్లకు పెరిగాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రతి 29 వేల మంది జనాభాకు ఒక బ్రాంచి ఉండగా, కేరళలో ప్రతి 16 వేలమందికి ఒక బ్రాంచి కడపజిల్లాలో 21వేలమందికి, కర్ణాటకలో ప్రతి 12 వేల మందికి ఒక బ్రాంచి కలదని శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు.

ఖమ్మంలో ఇటీవల ఒక గ్రామీణ బ్యాంకుకి ప్రారంభోత్సవం జరిగిందని, త్వరలోనే రాయలసీమలో ఒక బ్యాంకు శ్రీకాకుళంలో ఒక బ్యాంకు ఏర్పరచగలమని ఆర్థిక మంత్రి పేర్కొనగా రైతులకు రుణాలు ఇచ్చే బ్యాంకులు ఋణాలు ఇవ్వాలని ఆయన కోరారు.

సభకు ఆదోని మునిసిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీ రాయదోని సుబ్బయ్య అధ్యక్షతవహించారు.

వైశ్యబ్యాంకు డైరెక్టర్ శ్రీ సోమపెంకటేశ్వరరావు స్వాగతం చెబుతూ, మేనేజింగ్ డైరెక్టరు 20 నెలల కాలంలో 20 కొత్త శాఖలను తెరవాలని. దీపాజిట్లు 20 రెట్లు పెరిగాయని చెప్పారు.

బ్యాంకులో చిట్‌ఫండ్సు సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఇ సుప్తా ప్రారంభోత్సవం చేశారు సభలో శ్రీయుతులు హెచ్ రామలింగారెడ్డి ఆదోని పట్టణ కాంగ్రెస్ కమిటీకార్యదర్శి మహమ్మద్ ఇస్మాయిల్, హిందూపుర్ షా. మద్దూరు సుబ్బారెడ్డి ప్రసంగించారు శ్రీ సుకుమార్ చిట్ వందన సమర్పణ చేశారు.

గృహ నిర్మాణానికి శంకుస్థాపన

ఆ తర్వాత ఆర్థిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి టి. జి ఎల్. కృష్ణమూర్తి నగర్‌లో పిబ్బంది గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

అంతకు ముందు శ్రీ టి జి తిమ్మయ్య శెట్టి, టి.జి.ఎల్ వి ధర్మ సంస్థ తరపున విద్యాపీఠ సమర్పిస్తూ టి.జి ఎల్.వి. విద్యా సంస్థలనుస్థాపించాలన్న ఉద్దేశంతో 1961లు హైస్కూల్ నెలకొల్పామని చెప్పారు. ఒక కాలేజీ, ఒక సాంకేతిక సంస్థ ఏర్పాటు చేసే సంకల్పం కూడా కలదని ఆయన అన్నారు. తమ పిబ్బందికి గృహ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయల మేరకు ఋణం మంజూరుచేయవలసినదని జీవిత సభ్యుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ, జిల్లాలోని రైతులు సంతోషించి ధాన్యానికి సముచితమైన ధర లభించగలదని హామీ ఇచ్చారు.

మార్కెట్ లో కొనుగోలుదారులు సమృద్ధిగా లేని కారణంగా రైతులు ధాన్యం తక్కువ ధరకు అమ్మవలసి వస్తుందని కలెక్టర్ వివరించారు.

భారత ఆహార వాణిజ్య సంస్థ సమితి మైన ధరకు జిల్లాలోని తెల్లహంస ధాన్యం కొనడానికి సిద్ధంగా వుందని. రైతులు ధాన్యం అమ్ముకోడానికి అనువుగా జిల్లాలో మొత్తం ఆరు కేంద్రాలను ప్రారంభించనని కలెక్టర్ తెలియచేశారు.

భారత ఆహార సంస్థ ధాన్యాన్ని ఇప్పుడు 78 నుంచి 83 రూపాయల మధ్య కొంటున్నట్లు ఆయన తెలియచేశారు.

113 గ్రామాలలో నూరు శాతం పన్నుల వసూళ్ళు

1975-76 సంవత్సరానికి కరీంనగర్ జిల్లాలో 113 గ్రామాలలో నూటికి నూరు శాతం పన్నులు వసూలయ్యాయి.

వసూళ్ళలో జగిత్యాల వేములవాడ, మల్లియల్ సమితులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించాయి.

వసూలుచేయవలసిన 23 50, 760 రూపాయలలో ఈ జిల్లా 21, 40 183 రూపాయలను వసూలు చేసింది.

ఛాయాచిత్ర ప్రదర్శన

స్థానిక గాంధీ సెంటెనరీ మ్యూజియంలో అర్కియాలజీ మ్యూజియమ్సు శాఖ ఇటీవల ఛాయాచిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేసింది.

ఈ ప్రదర్శనకు జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ టి.బి.జి తిలక్ ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు సంఘటన గురించి దర్యాప్తు జరుగుతున్నారు.

నెల్లూరుజిల్లా కావలిలో జరిగిన బహిరంగ సభలో గిరిజనులకు ఇళ్ళస్థలాల పట్టాలను పంచుతున్న రాష్ట్ర సమగ్రపారిశ్రామికశాఖ మంత్రి శ్రీ డి. మునుస్వామి. మంత్రిజీ శ్రీమతి ఎమ్ లక్ష్మీదేవిని కూడా ఫొటోలో చూడవచ్చు

"మురికివాడల బాగుసేతకు మహిళలు కృషిచేయాలి"

కావలి సభలో శ్రీమతి లక్ష్మీదేవి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, మే 25— ప్రతి ఏడాది మహిళలు ఒకటి, రెండు మురికివాడలను ఎన్నుకొని, వాటిని శుభ్రపరచాలని, వాటికి అన్ని సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర శ్రీ. శాసనసభ్య శాఖ మంత్రిజీ శ్రీమతి ఎం. లక్ష్మీదేవి సూచించారు.

శ్రీమతి లక్ష్మీదేవి మొన్న కావలి వచ్చినప్పుడు ఆయనకు ట్రాన్సిస్టర్స్ బంగారపు యూత్ హోమ్ మాతృమండలి సభ్యులు ఘనంగా స్వాగతం చెప్పారు.

శ్రీమతియశోదమ్మ మంత్రిజీకి ఒకమెమొరాండం సమర్పిస్తూ, మహిళలు, బాలల ప్రమోజనానికి ఒక మహిళా సంక్షేమ కేంద్రాన్ని బాల్వాడీని ప్రారంభించవలసిందిగా కోరారు.

శ్రీమతి లక్ష్మీదేవికి స్వాగతం చెప్పిన వారిలో మహిళా శాఖ సంక్షేమ శాఖ విస్తరణాధికారిణి శ్రీమతి టి. భానుమతి, యూత్ హోంనికి చెందిన శ్రీమతి జి విజయలక్ష్మి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ పి.ప్రకాశ్ రెడ్డి, సమితి మాజీ అధ్యక్షుడు కె యానాది రెడ్డి, షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల సంఘానికి చెందిన శ్రీ డి. వల్లయ్య, తాలూకా పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ పై వెంకటరత్నం ప్రభృతులు వున్నారు

ఇందిరానగరి కాలనీ మహిళలు మంత్రిజీకి ఒక మెమొరాండాన్ని సమర్పిస్తూ, తమ కాలనీలో ఒకబస్టుమిషన్ కేంద్రాన్ని, పాలసేకరణ కేంద్రాన్ని ఏర్పాటుచేయవలసిందిగా కోరారు. ఈ కోర్కెలను తాను పరిశీలించగలమని శ్రీమతి లక్ష్మీదేవి హామీ ఇచ్చారు.

మంత్రితోపాటు జిల్లా శాసనసంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి పి హెచ్. జానకీదేవి కూడా వచ్చారు.

మంత్రి శ్రీ మునుస్వామికి కావలిలో ఘన స్వాగతం

మత్స్య శాఖ మంత్రి శ్రీ దామోదర మునుస్వామి మొన్న కావలి వచ్చినప్పుడు ఆయనకు జిల్లాకలెక్టరు శ్రీ పి. అప్పన్నరావు ఆర్ డి ఓ. శ్రీ ప్రకాశ్‌రెడ్డి, సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ కె. యానాదిరెడ్డి, యూత్ హోమ్‌అధ్యక్షుడు శ్రీ పి రంగయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి. వెంకటేశ్వర్లు,టి పి ఆర్ ఓ. శ్రీ పి రత్నం ప్రభృతులు స్వాగతం చెప్పారు.

మత్స్య కార్మికుల సమస్యల గురించి మంత్రికి శ్రీ యానాదిరెడ్డి వివరించి, వారికి వెంటనే నైలాన్ దారం సరఫరాచేయవలసిందిగా కోరారు. ఈ విషయంలో తాను శాయశక్తులా సహాయం చేయగలనని హామీ నిచ్చారు.

మార్కాపురం మునిసిపల్ బడ్జెటుకు ఆమోదం

ఒంగోలు, మే 25 — ప్రకాశం జిల్లా మార్కాపురం మునిసిపాలిటీ 1975-76 రివైజ్డు బడ్జెట్టును, 1976-77 అందనాల బడ్జెట్టును రాష్ట్రప్రభుత్వం ఆమోదించినట్లు ఆ పురపాలక సంఘం కమిషనరు శ్రీ కె. ఆంజనేయులు తెలియజేశారు.

రివైజ్డు బడ్జెట్టు ప్రారంభ నిల్వ 1 12 635 రూపాయలు, ఆదాయం 17 18 091 రూపాయలు కాగా అందులో అప్పు 16 92,620 రూపాయలు. మిగులు 1 38 096 రూపాయలు వున్నది.

అందనాల బడ్జెట్టులో ప్రారంభ నిల్వ 1 38 096 రూపాయలు, ఆదాయం 7 23,544 రూపాయలు అప్పు 789,212 రూపాయలు. మిగులు 72,428 రూపాయలుగా చూపారు.

సత్యవేడు తాలూకా చిట్టడవులలో జీడిమామిడి తోటలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, మే 25— చిత్తూరు జిల్లా సత్యవేడు తాలూకాలోని చిట్టడవులను జీడిమామిడి తోటలుగా మార్చడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించిన పథకాలను అటవీశాఖాధికారులు తయారుచేస్తున్నారు

సర్వి తోటలపెంపకం వల్ల దేశానికి విదేశమారకద్రవ్యార్జనకు అవకాశం కలుగుతుంది. సత్యవేడు తాలూకాలోని 10 వేల ఎకరాలలో జీడిమామిడి మొక్కలనునాటి వాటిని రోజులుగా పెంచడం జరుగుతుంది. రాష్ట్రీఅడవుల కార్పొరేషన్ జీడిమామిడి మొక్కలను నాటే కార్యక్రమాన్ని చేపడుతుంది. ఈ మొక్కలు నాటి పనులు అయిదు సంవత్సరాల అనంతరం అవి కాపుకు వస్తాయి. ఆ మొక్కలు అడవి ప్రదేశాలలో వేసుకగ లేక తడితర పైట్లు వేయడానికి, వాటిని దుర్బలవర్గాల వారికి ఇవ్వడానికి జిల్లా అధికారులు సంకల్పించారు,

ఇప్పటికే 150 ఎకరాల అడవి భూములలో హైదరాబాద్ జీడిమామిడి మొక్కలను నాటినట్లు చిత్తూరు అడవుల అసిస్టెంట్ కన్సర్వేటర్ శ్రీటి.వి.రంగనాథన్ తెలిపారు. ఈ విత్తనాలను బాపట్లలోని జీడిమామిడి పరిశోధనా కేంద్రం నుంచి తెప్పించినట్లు ఆయన పేర్కొన్నారు.

పల్లధాపూర్‌లో అటల పోటీలు

మార్కాపురం మే 25-మార్కాపురమండలి పల్లధాపూర్ గ్రామంలో బాపూజీ యువక మండలివారు ఇటీవల యువజనులకు అటల పోటీలు ఏర్పాటుచేశారు ఈ పోటీలకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ దామోదరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు బాపూజీ యువక మండలి కార్యదర్శి శ్రీ యువన్ ఉద్దీన్ నివేదిక చదివారు.

శ్రీ పి హెచ్. రంగారావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ ఎం. రామయ్య బహుమతులు పంచారు. మండలి అధ్యక్షుడు శ్రీ పి హెచ్. లక్ష్మీనరసింహారావు వందన సమర్పణ చేశారు

శ్రీకాళహస్తి సమితిలో పన్నుల వసూళ్ళు

శ్రీకాళహస్తి మే 25— చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తి సమితికి చెందిన 69 పంచాయతీలలోని 33 పంచాయతీలు నూటికి నూరు వాతం ఇచ్చి పన్నులను వసూలు చేశాయి.

ఏర్పేడు పంచాయతీలో ఈ సంవత్సరం మార్కెట్టు యార్డును నిర్మించిన ఫలితంగా ఆదాయం 2,250 రూపాయలు అదనంగా పెరిగినది. తొండంబేడు సమితికి చెందిన 69 పంచాయతీలకు 27 పంచాయతీలు నూటికి నూరుపాళ్ళు పన్నులు వసూలు చేశాయి.

ఖమ్మం, నల్గొండ జిల్లాలలో నాగార్జునబ్యాంకికి 32 శాఖలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఖమ్మం, మే 25— మొన్న ఇక్కడ నాగార్జున గ్రామీణ బ్యాంకులో ఏర్పాటయిన ప్రత్యేక సమావేశంలో 32 మంది బలహీన వర్గాలకుచెందిన మహిళలకు సుమారు 46 వేల రూపాయల స్వల్పకాలిక ఋణాలను ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ పి. వి ఆర్. కె. ప్రసాద్ అందజేశారు

గ్రామీణ బ్యాంకి ఈ జిల్లాలో బలహీన వర్గాలవారికి పథకాల కింద ఇప్పటివరకు 21 లక్షల రూపాయల ఋణాలను పంజూరుచేసినట్లు బ్యాంకి చైర్మన్ శ్రీ మధుసూదనరావు తెలియచేశారు

శ్రీ సంక్షేమశాఖాధికారి శ్రీమతి ఎం. జయలక్ష్మి వందనసమర్పణం చేశారు.

నాగార్జున గ్రామీణ బ్యాంకి డైరెక్టర్ల ప్రథమ సమావేశం బ్యాంకి కార్యాలయంలో జరిగినది.

గ్రామాలలో ఆర్థిక సహకారాన్ని విస్తృతపరచడానికి ఖమ్మం, నల్లగొండ జిల్లాలలో అదనంగా 32శాఖలను ఏర్పాటు చేయవలెనని, హామీలు కోరే వర్గాలని పరిశీలించి గ్రూప్ సెక్యూరిటీ వర్గాలను అమలు పరచవలెనని సమావేశంలో నిర్ణయించారు.

అదనంగా ఏర్పాటుచేస్తున్న ఈ 32 శాఖలలో ప్రతి శాఖకు మేనేజరును, వీర్లు ఆఫీసరును, క్యాషియర్-కం-క్లర్కు చొప్పున నియమిస్తారు. సేవకులు వుంటారు.

తుంగతుర్తిలో రైతుల సేవాసహకార సంఘం

మార్యాపేట మే 25— తుంగతుర్తిలో ఇటీవల 112 మంది సభ్యులతో రైతుల సేవా సంఘాన్ని ఏర్పాటుచేశారు. పది గ్రామాలకు చెందిన రైతులు సభ్యులుగా వున్న ఈ సొసైటీ చీఫ్ ప్రమోటర్‌గా శ్రీ పి. సీతారామారావును ఎన్నుకున్నారు ఈ సంఘర్షంలో జరిగిన సభకు శ్రీ జి. వెంకటనరసయ్య అధ్యక్షత వహించారు.

ఈ సొసైటీ లక్ష్యాల గురించి నల్గొండ సబ్ రిజిస్ట్రార్ శ్రీ ఎం హనుమంతరావు వివరించారు. ఎన్నికలను మార్యాపేట తాలూకా కోఆపరేటివ్ ఆఫీసర్ శ్రీ ఎ వి. ఖురేషి నిర్వహించారు తుంగతుర్తి సహకార విస్తరణాధికారి శ్రీ ఆర్. శ్రీకృష్ణారావు వందన సమర్పణ చేశారు. శ్రీ పై రామనరసయ్య కూడా సభకు హాజరైనారు.

తిరుపతివార్తలు

వెండి, బంగారం ధరలు

	బొంబాయి, మే 25—
బంగారం స్టాండర్డ్	623-00
వెండి (.999)	1,278-00
(.916)	—
	మద్రాసు, మే 25—
బంగారం స్టాండర్డ్ పదిగ్రాములు	541-00
వెండి కిలో	1300-00
పది గ్రాములు	13-10

ధాన్యం

		విజయవాడ, మే 25—
మసూరి	క్వింటాల్	108-00
అక్కుపట్టు		96-00
మసూరి బియ్యం		188-00
అక్కుపట్టు ..		167-00
		గుడివాడ, మే 25—
మసూరి ధాన్యం		102-62
అక్కుపట్టు		93-33

అపరాలు

		విజయవాడ, మే 25—
కందులు	క్వింటాల్	120-00
మినుములు		208-00
పెసలు		145-00
పెసగలు		125-00
దనియాలు		425-00

వేరుశనగకాయ

విజయవాడ	క్వింటాల్	150-00
తెనాలి		156-20

నూనె

వేరుశెనగనూనె	445-00

మిర్చి

గుంటూరు క్వింటాల్ తి 2	
ఒకటవ రకం	675-00
రెండవ రకం	600-00

పసుపు కొమ్ములు

దుగ్గిరాల	240-00

ఉల్లి

	తాడేపల్లిగూడెం, మే 25—
బళ్ళారి రకం	32-00

బెల్లం

అనకాపల్లిలో ఒకటవరకం	
మూడవ రకం	178-50

కరీంనగర్ జిల్లా వార్తలు

భారత ఆహార వాణిజ్య సంస్థచే జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

కరీంనగర్, మే 25— స్థానిక జిల్లా పరిషత్ భవనంలో ఏర్పాటుచేసిన అధికారుల సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ, జిల్లాలోని రైతులు పండించిన ధాన్యానికి సముచితమైన ధర లభించగలదని హామీ ఇచ్చారు.

మార్కెట్ లో కొనుగోలుదారులు సమృద్ధిగా లేని కారణంగా రైతులు ధాన్యం తక్కువ ధరకు అమ్మవలసి వస్తుందని కలెక్టర్ వివరించారు.

భారత ఆహార వాణిజ్య సంస్థ సమితి మైన ధరకు జిల్లాలోని తెల్లహంస ధాన్యం కొనడానికి సిద్ధంగా వుందని. రైతులు ధాన్యం అమ్ముకోడానికి అనువుగా జిల్లాలో మొత్తం ఆరు కేంద్రాలను ప్రారంభించనని కలెక్టర్ తెలియచేశారు.

భారత ఆహార సంస్థ ధాన్యాన్ని ఇప్పుడు 78 నుంచి 83 రూపాయల మధ్య కొంటున్నట్లు ఆయన తెలియచేశారు.

113 గ్రామాలలో నూరు శాతం పన్నుల వసూళ్ళు

1975-76 సంవత్సరానికి కరీంనగర్ జిల్లాలో 113 గ్రామాలలో నూటికి నూరు శాతం పన్నులు వసూలయ్యాయి.

వసూళ్ళలో జగిత్యాల వేములవాడ, మల్లియల్ సమితులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సంపాదించాయి.

వసూలుచేయవలసిన 23 50, 760 రూపాయలలో ఈ జిల్లా 21, 40 183 రూపాయలను వసూలు చేసింది.

పెద్దపల్లి పరంలో మిగులు భూమి పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, మే 25— ఆదోని ఆర్. డి.ఓ. శ్రీ హాట్. నాగయ్య నిన్న ఇక్కడి పరిశీలనలో మాట్లాడుతూ, పెద్దపల్లి పరం గ్రామంలో భూ సంస్కరణల చట్టం కింద 874-00 ఎకరాల మిగులు భూమిని ప్రభుత్వం స్వాధీనంచేసుకొని, దానిని భూమి లేని రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆ భూమి పొందినవారికి కల్పించిన సౌకర్యాల గురించి ఆయన వివరించారు.

నిజాం గ్రామంలో అయిదుగురి అరెస్టు

మొన్న నిజాంగ్రామానికి పాదయాత్ర జరిపిన ఇద్దరు కాంగ్రెసు కార్యకర్తలు మరియు గుర్తు తెలియని వ్యక్తులలో గ్రామంలోని శ్రీ మహ్మద్ అలీ ఖాన్‌కు చెందిన 30 ఎకరాలలో ఆరేసు ఎకరాలను దౌర్జన్యంగా ఆక్రమించిన దానిలో హరిజనుల కోసం ఇండ్లు నిర్మించడానికి ప్రయత్నించారన్న ఆరోపణపై పోలీసులు వారిని ఐ పి సి. 144, 447 సెక్షన్ కింద అరెస్టుచేశారు.

పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్యామ సుందర్ ఈ సంఘటన గురించి దర్యాప్తు జరుపుతున్నారు.

కొత్తగా రెండు టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు

ఈ జిల్లాలోని కొత్తపల్లి మరియు డామిగుండ కాలనీలలో కొత్తగా ఏర్పాటు చేసిన టెలిఫోన్ ఎక్స్ఛేంజీలను సికింద్రాబాద్ టెలిఫోన్స్ డివిజనల్ ఇంజనీర్ ప్రారంభోత్సవం చేశారు.

కరీంనగర్ సమితిలో 50 వేలలో రోడ్ల నిర్మాణం

కరీంనగర్ పంచాయతీ సమితి 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలోని రూపొందించిన అభివృద్ధి కార్యక్రమాలను సమితి స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎం. గోవిందరావు సమీక్షించారు.

సమితిలో తిమ్మాపూర్‌లోని 20 ఎకరాల అడవిని ఆయకట్టును నాగులోరి తీసుకు రావడానికి అడిషనల్ డైరెక్టర్ ఇరిగేషన్ క్రింద అనుమతి పొందిన పని ఈ సమితి 2,800 రూపాయల వ్యయంతో పూర్తిచేసింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి నార్మల్ డైరెక్టర్ ఇరిగేషన్ క్రింద పని 13 700 రూపాయల నిధితో 6 800 రూపాయల వ్యయంతో చింతకుంట, మధుసూదన్, చర్ల బూతకూరు గ్రామాలలో పూర్తికాని పనులను సమితి పూర్తి చేసింది.

నివేదన
ఫిలెక్జియా, హంగేరీ.

ఇప్పుడు
గిబరెలిన్ గిబరెలిక్ ఏసిడ్
ద్వారా 1½ రెట్లు పెద్దవి.
విత్తనములులేని ద్రాక్ష
ఉత్పత్తి చేయండి.

గిబరెలిన్ గిబరెలిక్ ఏసిడ్ ఒక అత్యావశ్యకమైన సహజీయ పదార్థము. ఇది విత్తనములు లేని, సహజంగా వుండే సైజు కన్న 1½ రెట్లు పెద్ద ద్రాక్ష పండ్లను వుత్పత్తి చేస్తుంది. అంతేగాక, ద్రాక్ష పండ్లు తీపిగా వుత్పన్నంగావుంచు తుంది.
గిబరెలిన్ గిబరెలిక్ ఏసిడ్ ఫిలెక్జియా, హంగేరీలలో విస్తృత పరిశోధన వల్ల తయారు చేయబడి, ద్రాక్ష తోటల వ్యవసాయ దారులకు, వ్యాప్తులకు ఎలాంటి నష్టం లేకుండా, అధిక దిగుబడి పొందటానికైన ఒక చక్కని పరిష్కారము.
ఆకుపచ్చ లేబిల్ గల గిబరెలిన్ గిబరెలిక్ ఏసిడ్ వాడి అధిక దిగుబడి హెక్టు లాభాలు పొందండి.
అధిక వివరములకు సంప్రదించండి.
ఇండియాలో మా అధికృత ప్రతినిధులు:
శ్రీ. ఎస్. బి. మిస్త్రా
84, మహేశ్ బిల్డింగ్, మహుంగ (సెంట్రల్ రైల్వే), బొంబాయి-19.
తయారు చేయు వారు: ఫిలెక్జియా నేచర్వరీ బయోలాజికల్స్ అండ్ ఫీడ్‌స్టఫ్స్ టయోడ్, బుడాపెస్ట్ ఎక్స్, బ్యూగ్ యు 9, హంగేరీ.
పంపిణీదారులు: మెసిర్స్ హంగేరియన్ ట్రేడింగ్ కంపెనీ ఫర్ ఫార్మ్ సిబిల్ ప్రాడక్ట్స్, బుడాపెస్ట్ పి. ఒ. బి. 126.

గిబరెలిన్ గిబరెలిక్ ఏసిడ్

JAISONS 4156

రాష్ట్రానికి ఇతోధికంగా ఋణ సౌకర్యాల కల్పన

కేంద్ర సంస్థలకు ముఖ్యమంత్రి అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, మే 24-- ఆంధ్రప్రదేశ్‌కు ఇతోధికంగా పరపతి సౌకర్యాలు కల్పించడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలలో వాగ్దానవలసిందిగా అఖిలభారత స్థాయి పరపతి సంస్థలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అభ్యర్థించారు.

సంస్థానపరమైన పెట్టుబడులపై రాష్ట్ర కాయికమిటీ సమావేశంలో అధ్యక్షోపన్యాసం చేస్తూ "అఖిలభారత స్థాయి పరపతి సంస్థలు తమ మొత్తం ఋణ సహాయంలో 61 శాతం మాత్రమే ఆంధ్రప్రదేశానికి ఇస్తున్నాయి జనాభా, విస్తీర్ణం ప్రాతిపదికపై మాకు హెచ్చువాటా లభించి వుండవలసిందని" ఆయన అన్నారు.

బలహీనవర్గాల స్థితిగతుల మెరుగు పరిచే చేస్తున్న కృషికి బ్యాంకింగ్ రంగం నుంచి హెచ్చుగా సహాయం లభించడం అవసరమని వచ్చారు రైతులు వ్యవసాయకూలీల అభివృద్ధి సంస్థల ద్వారా ఋణ సహాయం చేయడంలో బ్యాంకులు ఇలాటివిగా పాల్గొనాలని ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి అన్నారు

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ బొక్కా రావు పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ జనిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తదితరు అధికారులు బ్యాంకుల ప్రతినిధులు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

13 సంవత్సరాలు ప్రయాణం చేసిన పోస్టు కార్డు

హైదరాబాద్, మే 25-పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరు నుంచి 1963 లో ఈ నగరంలోని దిన పత్రికలలో ఒక ప్రకటనలో పని చేస్తున్న ఒక ఉద్యోగికి వ్రాసిన ఒక పోస్టుకార్డు తన గమ్యస్థానం చేరడానికి ఒక పుష్కరం(పన్నెండు సంవత్సరాలు) పైగా పట్టింది.

అప్పుడిలో పోస్టుకార్డు ఖరీదు అయిదు పైసలు. ఒక దినపత్రికలో పనిచేస్తున్న ప్రూఫ్ రీడరు శ్రీసత్య నారాయణ 1963 మే 4వ తేదీన ఆ కార్డును. తన సహచరుడు శ్రీవి. ఎస్. భాస్కరన్‌కు వ్రాశాడు. అది ఆయనకు నిన్న అందింది.

పోస్టుకార్డు ఖరీదు ఇప్పుడు 15పైసలు గదా! తపాలా అధికారులు అదనంగా డబ్బు వసూలు చేయకుండా "సకాలంలో" ఆయనకు ఆ కార్డును నిన్న అందజేశారు. శ్రీసత్యనారాయణ, భాస్కరన్ ఇప్పుడు ఇక్కడ మరొక కొత్త దిన పత్రికలో పనిచేస్తున్నారు. శ్రీ భాస్కరన్‌కు ఆ కార్డు అంతే ఏమీ పట్టదు శ్రీ సత్యనారాయణ కూడా అర్థం అయినట్టే వున్నారు.

పార్లమెంటులో ప్రశ్నోత్తరాలు

గృహ నిర్మాణానికి ఎల్. ఐ. సి. అప్పులు

న్యూఢిల్లీ, మే 25— గృహనిర్మాణానికి జీవితబీమాసంస్థ పాలసీదారులకు ఇచ్చే అప్పులపై 11.5 శాతం వడ్డీని వసూలుచేస్తే వడ్డీ మొత్తంలోనే అప్పు పొందడానికి అయ్యే ఖర్చుకూడా చెల్లిస్తున్నారని నేడు రాజ్యసభలో ఆర్థిక ఉపమంత్రి శ్రీమతి సుశీలా రోహతగి తెలిపారు.

అమెరికాకు దాణసంచా ఎగుమతి అవకాశాలు

ఇండియాలో దాణసంచా తయారుచేసే ప్రధాన సంస్థల తరఫున ఒక ప్రతినిధివర్గం ఇటీవల అమెరికాను సందర్శించి. ఆ దేశానికి ఇండియన్ దాణసంచాను ఎగుమతి చేయడానికి గల అవకాశాల గురించి పరిశీలించి వచ్చినట్టు నేడు రాజ్యసభలో వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. ఉపాధ్యాయ తెలిపుతజేశారు. అమెరికాకుండ ఇదేహాదిరి ప్రతినిధివర్గం ఒకటి ఇండియాను త్వరలోనే సందర్శించగలదని భావిస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

కొబ్బరి పీచుపై ఎగుమతి సుంకం రద్దు సమస్య

కొబ్బరి పీచుపై ఎగుమతి సుంకాన్ని రద్దుచేసే ప్రతిపాదన ఇప్పటికీ పరిశీలనలో కలదని. ఈ చర్య తీసికొంటే ఏ దేశకు విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించడానికి వీలు అవుతుందో ఇంకా ఇమిత్తంగా అంచనావేయడం సాధ్యపడలేదని నేడు రాజ్యసభలో వాణిజ్య మంత్రి శ్రీ ఉపాధ్యాయ ప్రకటించారు.

దక్షిణ వియత్నామ్ ఎదేశాంగ మంత్రిణి మదాం బిన్ న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్‌తో చర్చించినప్పటి ఫొటో

తేయాకు తోటల పరిశ్రమను జాతీయంచేసే యోచనలేదు

రాజ్యసభలో శ్రీ ఛటోపాధ్యాయ ప్రకటన

న్యూఢిల్లీ, మే 25— తేయాకు తోటల పరిశ్రమను, వాణిజ్యాన్ని జాతీయంచేసే ప్రతిపాదనేదీ లేదని వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. ఉపాధ్యాయ నేడు రాజ్యసభలో తెలిపారు

తేయాకు ఎగుమతులపై 1975-76 లో కిలోకు 11-27 రూపాయల వంతున లభించిందని ఆయన తెలిపారు. 1974 లో కిలోకు 6.48 రూపాయల వంతున ఎగుమతులపై లభించిందని ఆయన వివరించారు

రోటల మూసివేతపట్ల ఆందోళన

తేయాకు రోటలలో నష్టంగా నడపని వాటిపట్ల మూతపడిన రోటలలో పనిచేసే పనివారిలో పెరుగుతున్న నిరుద్యోగంపట్ల లోకసభ (దరఖాస్తులు) కమిటి ఆందోళన వ్యక్తం చేసింది.

అలాంటి వారికి ఉద్యోగ అవకాశాల కల్పనకై కేంద్ర ప్రభుత్వానికి తగిన యంత్రాంగం లేదని కార్మికశాఖ ప్రతినిధులు తమకు సమర్పించిన వివరాలు తమకు సమ్మతం కలిగించలేదని కమిటి నేడు లోకసభకు సమర్పించిన నివేదిక పేర్కొంటున్నది

తేయాకు ఎగుమతిద్వారా విదేశ మారక ద్రవ్యాన్ని పొందుతున్న కేంద్ర ప్రభుత్వం, ఆ పరిశ్రమను పరిష్కరించడానికి దిగకపోతే ఉపేక్షించరాదని కమిటి పేర్కొన్నది.

శ్రీ చవాన్ విమర్శ

(1వ పేజీ తరువాయి)

విస్తరించడం తప్ప వేరు వాటా తప్పకుండా పెంచవలసిందని ఆయన సూచించారు

ఈ సందర్భంగా శ్రీ చవాన్ శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటనను ప్రస్తావించారు.

"పారిశ్రామిక విప్లవాన్ని భారతదేశం కోల్పోయింది సాంకేతిక విప్లవాన్నుకూడా కోల్పోవలసిరాదు" అని శ్రీమతి గాంధి ఇటీవల అన్నారు

చైనా పాకిస్తాన్‌లతో సంబంధాలకై ఇండియా రీసర్చు, డెవలప్. బిగ్గెస్టదేశ ప్రస్తుత పైకి. సోవియట్ యూనియన్ సరిహద్దు సమస్య పెరుగుతున్న సంబంధాల గురించి శ్రీ చవాన్ తమ ప్రసంగంలో ప్రస్తావించారు.

భారత వ్యతిరేక ప్రచారాన్ని నివారించడంలో ధాకా నాయకత్వం విఫలమైందని ఆయన అన్నారు

సోవియట్ దేశాలతో మన సంబంధాలు విదేశాలకు విధానానికి ఎంతో ముఖ్యమైన పని అయిన దవచించారు.

మన పొరుగు దేశాలతో అయిదాల నడవడా, డిగోగార్సియాలో సైనిక స్థావరం ఏర్పాటు కొన్ని ముఖ్యమైన విషయాలపై ఇండియా అమెరికాల మధ్య సైద్ధాంతిక వ్యత్యాసం వున్నదని శ్రీ చవాన్ పేర్కొన్నారు

మన విదేశాంగ విధానంలో అలీన విధానం ముఖ్యమైనదని ఆయన అన్నారు అంతర్జాతీయ పరిణామాలను ప్రభుత్వం పరిగణనలోనికి తీసుకుంటున్నదని అప్రమత్తంగా వుండవలసిన అవసరముందని శ్రీ చవాన్ పేర్కొనారు.

నెహ్రూ చిత్రంతో తపాలాబిళ్ళ

న్యూఢిల్లీ, మే 25— జవహర్‌లాల్ నెహ్రూ 12వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రంతో 25 పైసల తపాలాబిళ్ళను ఈ నెల 27 వ తేదీతపాలా శాఖ జారీ చేస్తున్నది.

అమెరికానుంచి ఆహార ధాన్యాల దిగుమతి

—లోకసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మే 25— ఇండియా, అమెరికా ప్రభుత్వాల మధ్య మే మూడవ తేదీన జరిగిన ఒప్పందం ప్రకారం నాలుగు లక్షల ఉన్నుల గోధుమ, లక్ష టన్నుల బియ్యం దిగుమతి చేసుకోవడానికి అవకాశం కలిగించింది. అవి అమెరికా వ్యవసాయ వాణిజ్యాభివృద్ధి సహాయ చట్టం కింద వస్తువులు కాగలవని నేడు రాజ్యసభలో ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ఈ వస్తువుల ఎగుమతి విలువ 880 లక్షల డాలర్లు అని. అందులో అయిదు శాతాన్ని రొక్కంగా చెల్లించవలసివుంటుంది. మిగిలిన బాగాన్ని అప్పుగా వలభయ ఏళ్ళలో డాలర్ల రూపంలో చెల్లించాలని అందులో పదేళ్ళ గ్రేస్ పీరియడ్ కూడా చేరివుందని. మొదటి పదేళ్ళలో సాలుకు రెండు శాతం వడ్డీ, మిగిలిన ముప్పయి సంవత్సరాలలో మూడు శాతం వడ్డీని చెల్లించవలసివుంటుందని ఆయన తెలిపారు

దాక డిపోల ద్వారా వంటనూనె అవసరాలను, ఇతర అన్న అంశాలను దృష్టిలో వుంచుకుని తగినంతగా ఆహార ధాన్యాలను నిల్వ చేయడం అవసరమని ప్రభుత్వం భావించిందని. అట్టి ధాన్యం నిల్వలు నిర్మించు కొనడానికి దేశంలో బ్రొక్యూర్ మెంట్. దిగుమతుల సమేతంగా వీలైన అన్ని ఖర్చును వినియోగిస్తున్నట్టు ఆయన వివరించారు.

రాజ్యాంగ సవరణ

(1వ పేజీ తరువాయి)

లాల ఏర్పాటును కోరుతున్నాయని. అవి వృద్ధి చెందిన దేశాలు కూడా పాలనపరమైన ఈ సూచనను బలపరిచాయని తెలిపారు

ఈ కొత్త సవరణ పిల్లా రాజ్యాంగంలోని 297 వ సూత్రం పరిధిని విస్తరించాలని కోరుతున్నదని దాని ప్రకారం ఇండియా ప్రత్యేక ఆర్థిక మండలం లోపల సముద్రంలో వున్న అన్ని భూములు, ఖనిజాలు ఇతర విలువైన వస్తువులు ఇండియన్ యూనియన్‌కే చెందుతాయని ఆయన వివరించారు.

శ్రీ సోమనాథచటర్జీ(సి పి. ఎం) వర్షను ప్రారంభిస్తూ. వ్యవసాయ సంస్కరణల కాసవాలను రాజ్యాంగం తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడాన్ని మాత్రప్రాయంగా తాము బలపరుస్తున్నామని అయితే అవ్యవస్థరర వివరాలు ప్రచురణ నిర్మాణ చట్టంవంటివాటినలను రక్షణకల్పించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.

ప్రత్యేక ఆర్థిక మండలం నిర్మాణాన్ని గురించి ప్రస్తావిస్తూ చెపల వేట విషయంలో రాష్ట్రాల హక్కుల మాట ఏమిటని ఆయన ప్రశ్నించారు. తమ ఆర్థిక సామర్థ్యసంపత్తి పెంచుకొనడానికి రాష్ట్రాలకు గల హక్కులను భంగం కలుగకుండా చూడాలని ఆయన కోరారు.

నాగ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఎస్ ఎన్. సిన్హా ఈ బిల్లును ఆదరాబాదరగా ఆమోదించవలసిన అవసరం లేదనుకుని అడిగారు.

రాష్ట్రపతి పెడ్యూల్‌లో చేర్చవలసిన బిల్లు లన్నిటిని ప్రభుత్వం పరిశీలించి వుంటుందనే నమ్మకంపై తాను సవరణ బిల్లును బలపరుస్తున్నానని ఆయన తెలిపారు

కర్ణాటక ప్రభుత్వం విజిలెన్స్ కమిషన్ 1975-76 లో అవినీతి ఆరోపణలపై 102 మంది ప్రభుత్వోద్యోగులను అరెస్టుచేసినట్టు బెంగుళూరు వార్త.

సభలు - సమావేశాలు

మిర్యాలగూడ మే 25-ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా 26వ తేదీ సాయంత్రం 6-30 గంటలకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో "నాగార్జున పాల్పెంట్ ఆయిల్ ఇండస్ట్రీస్"కు ప్రారంభోత్సవం చేస్తారు. మహాసభకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ టి. అంజయ్య అధ్యక్షత వహిస్తారు తెలంగాణా అభివృద్ధి బోర్డు అధ్యక్షులు శ్రీ వి. జగన్నాథరావు పాల్గొంటారు.

ప్రధాని ఆర్థిక పథకం అమలుకు అధికార బృందాలు

గుంటూరులో మంత్రి శ్రీ కేశవులు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, మే 24— గుంటూరు జిల్లాలో ప్రధాని ఆర్థిక కార్యక్రమాన్ని శీఘ్రగతిన అమలుపరిచేందుకు స్థానిక స్థాయిలో అధికారుల బృందాలు పర్యటిస్తాయని నేడు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా ఇక్కడకు వచ్చిన రాష్ట్ర చేనేతశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు ఎత్తిరా గోష్ఠిలో తెలిపారు

నేటి సాయంత్రం గుంటూరులో కలెక్టరేట్‌లో జరిగిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం ప్రగతిని సమీక్షించే సమావేశంలో మంత్రి వాగ్దానం చేశారు

జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. ఉమ్మారావు, డి ఆర్. డి. శ్రీ కె. ఎస్ శర్మ, ఎం ఎల్ ఎల్, ఎం పీ లు ప్రభుత్వాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

జిల్లా ప్రగతిని మంత్రివివరిస్తూ 1975-76 సంవత్సరంలో 10 వేల మందికి 820 ఎకరాల మామూలు పట్టాలు మంజూరు చేశామని. ప్రభుత్వ బంజరు భూములు 10వేల ఎకరాలు పేద వేల మందికి పంచారు చేశామని మంత్రి తెలియజేశారు.

జిల్లాలో ఖరీఫ్ పంట నుంచి 1 10 000 టన్నుల లెవి ధాన్యం సేకరణ జరిగిందని మంత్రి చెప్పారు.

పెద్ద జిల్లా అయిన గుంటూరుకు 25 లక్షలు మంజూరు చేయవలసిందిగా అయిన ప్రభుత్వానికి విన్నవిస్తు చేశామని అయిన చెప్పారు

అన్ని రంగాలలో జిల్లా గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆయన ప్రకటించారు.

జిల్లాలో 70 వేల ఎకరాల మామిడి అడవులుగా నాటవేయడానికి ప్రభుత్వం జరగడం ప్రస్తుత కార్యక్రమంలో ఒక విశేషంగా మంత్రి పేర్కొన్నారు.

కొన్ని సాంకేతిక కారణాలు ఇబ్బందుల కారణంగా మా సంస్థలకు ఇళ్ళ స్థలాల పంపిణీ చేయడంలో జాప్యం జరిగిందని ఆయన అన్నారు

అన్నివర్గాలలో అధికంగా నాలుగు కంగా పెరుగుతున్న ప్రజల పెరుగుదల సమస్యకు పరిష్కారం కనుగొనడం ఇప్పటి అవసరం అని మంత్రి అన్నారు

జిల్లాలో 18 లక్షల మామిడి మొక్కలు జిల్లా పరిషత్తుగా ఎంపికి చేశామని జిల్లాలో ఎర్రగడ్డ అని మంత్రి శ్రీ ఆర్. ఉమ్మారావు తెలియజేశారు

గుంటూరుజిల్లా కేంద్ర సహకారబ్యాంకు ప్రజలకు ఇచ్చిన ఋణాలను అప్పుడైనా తిరిగి వసూలుచేసి రాష్ట్రంలో నాలుగవ స్థానం కాపాడించిందని. జూన్ నెలలోగా 90 శాతం ఋణాలను వసూలు చేయగలమని కలెక్టర్ పేర్కొన్నారు

38 లక్షల రూపాయల అప్పులో రూపాయలను కొని 875 ఎకరాలను అయిదువేల మందికి 450 ఎకరాలను పెదుమందికి పంపిణీచేస్తున్నామని ఎంపిపిలు తెలియజేశారు

ఇలాంటివారికి చెందిన ఎనిమిదేళ్ల నుంచి 19 వేల ఎకరాల భూమిని ఎంపికి చేసినట్టు శ్రీ ఉమ్మారావు తెలియజేశారు

యూరప్ ఆర్థికసంఘంరీతిలో ప్రాంతీయ ఆర్థిక ఒప్పందం

రాజ్యసభలో శ్రీ వి. బి. రాజు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 24— యూరప్ ఆర్థిక సంఘం. ఆసియా సమైక్యత సంస్థల ఎత్తడిలో ప్రాంతీయ ఆర్థిక ఒప్పందం జరగాలని నేడు రాజ్యసభలో శ్రీ వి. బి. రాజు సూచించారు

విదేశీ మంత్రిత్వశాఖ పని తీరుతెన్నులపై జరిగిన చర్చలో అయన వాగ్దానం.

ప్రభుత్వ విదేశాంగ విధానాలను శ్రీ రాజు గట్టిగా సమర్థిస్తూ శ్రీమతి గాంధి శ్రీ చవాన్‌ల కృషిని ప్రశంసించారు

భారత దేశం స్వాతంత్ర్యం పొందిన నప్పటి నుంచి స్వతంత్రమైన విదేశీ విధానాన్ని అవలంబిస్తున్నదని శ్రీ రాజు చెప్పారు అలీన దేశాల మధ్య ఆర్థిక సహకారం పెంచడం కోసం ఇండియా ఇటీవల ఒక సమావేశాన్ని ఏర్పాటుచేయాలని శ్రీ రాజు సూచించారు

తొలుత వి పి ఎస్ సాయిబాబా శ్రీ రాజుపేర్కొన్న అంశాలు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి సంబంధించి దిల్లీలో సమావేశం అయి సమీక్షించాలని అయన అన్నారు

ఇలాంటివారికి చెందిన ఎనిమిదేళ్ల నుంచి 19 వేల ఎకరాల భూమిని ఎంపికి చేసినట్టు శ్రీ ఉమ్మారావు తెలియజేశారు

దేవరకోట గ్రామం అగ్నిప్రమాదంలో బాలుని మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు మే 24— కృష్ణాజిల్లా దివిసీమలోని దేవరకోట గ్రామంలోని గాదెలపాలెంలో మొన్న సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో 34 పాకలు పూర్తిగా దగ్ధమైనట్టు సమాచారం. ఎనిమిది సంవత్సరాల వయస్సుగల ఒక బాలుడు మంటలలో కాలి మరణించాడు

గుంటూరులో అగ్నిప్రమాదాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు మే 24— నేటి రాత్రి 8-45 గంటలకు ఇక్కడి అరండల్ పేట 11 వ లైన్ మొదటి అప్పరోడ్‌లోని ఎలక్ట్రిక్ ట్రాన్స్‌ఫార్మర్‌లోని విద్యుత్ పని బాక్సులు తగులబడిగా అగ్నిమాపక దళం వెంటనే వెళ్ళి ఆర్పివేశారని డివిజనల్ ఫైర్‌ఆఫీసర్ శ్రీ కృష్ణమూర్తి తెలియజేశారు.

ఇదేరాత్రి 7-30 గంటలకు బ్రాడీపేటలోని గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో ఒక గడివెత తగులబడి రెండు వేల రూపాయల నష్టం వాటిల్లిందని పంటలను వెంటనే అదుపు చేశామని ఆయన చెప్పారు

నేటి ఉదయం సుమారు ఏడు గంటలకు నిడుబ్రోలులో జరిగిన అగ్నిప్రమాదంలో 7 ఇళ్ళు పక్కన గడ్డివాములు కాలిపోయాయి 21 వేల లక్ష నష్టమని అంచనా

గుంటూరు నుంచి ఫైర్ ఇంజన్లు వెళ్ళి మంటలను ఆర్పివేశాయని ఆయన చెప్పారు.

సాయంత్రం 5-30 గంటలకు కాంగ్రెస్ గ్రామంలో 6-40 గంటలకు మేడికొండూరులో అగ్నిప్రమాదం వార్త తెలిసి గుంటూరు నుంచి ఫైర్ ఇంజన్లు వెళ్ళాయి

తెనాలి, ఇంటూరులలో 160 పూరిళ్ళు దగ్గం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మే 24— తెనాలిలో రెండు బోట్ల ఇంటూరు హరిజనవాడలోను సంభవించిన అగ్నిప్రమాదాలలో పూరిళ్ళు దగ్ధమైపోయాయి.

ఈ మూడు ప్రమాదాలవల్ల రెండు లక్షల రూపాయలకు పైగా నష్టంకలిగింది

తెనాలి గంగానమ్మ పేటలో నేటి మధ్యాహ్నం 12 గంటలప్పుడు సంభవించిన అగ్నిప్రమాదంలో 40 పూరిళ్ళు, గడ్డివాములు మూడు దగ్ధాలు తగులబడిపోయాయి

గాలి తీవ్రంగా వుండటంలో ప్రజలు శీఘ్రగతులై నాడాములు ఇళ్ళలోనే వదిలి బయటికి పరుగెత్తారు

సాయంత్రం రామలింగేశ్వర పేటలో సంభవించిన అగ్ని ప్రమాదంలో నాలుగు పూరిళ్ళు తగులబడిపోయాయి.

ఇంటూరు హరిజనవాడలో 110 పూరిళ్లు తగులబడినాయి

నుంచలు తర్వాతనికి గుంటూరునుంచి ఫైరింజన్ వచ్చింది.

అగ్నిప్రమాద బాధితులకు నిత్యం సహాయం ఏర్పాటు చేస్తున్నామని. సత్వర ఆర్థిక సహాయానికి యత్నిస్తున్నామని తహసిల్దారు శ్రీనివాసరావు తెలిపారు

మద్రాసులో 150 గుడిసెలు దగ్ధం

గాయపడిన ఒకరి మృతి

మద్రాసు మే 24— మద్రాసులో నేటి మధ్యాహ్నం సంభవించిన అగ్నిప్రమాదంలో 150 గుడిసెలు దగ్ధమైనాయి గాయపడిన ఒక వ్యక్తి చికిత్సలో మరి ఎలుగుచు గాయపడ్డాడు.

'దీర్ఘకాలిక. సుస్థిరప్రాతిపదికపై' పరస్పరసహకారాభివృద్ధికి కృషి

—భారత, రుమేనియా ప్రకటనలో ఉద్ఘాటన

న్యూఢిల్లీ మే 24—"దీర్ఘకాలిక సుస్థిరమైన ప్రాతిపదికపై" ఉభయ దేశాల మధ్య సహకారాన్ని పెంపొందించాలన్న ఆకాంక్షను ఇండియా రుమేనియా వ్యక్తం చేశాయి.

రుమేనియా ప్రధాని మేనియా హానెస్కూ భారత దేశ పర్యటన సందర్భంగా పెంపొందిన సంయుక్త అధికార ప్రకటనలో ఈ విషయం పేర్కొన్నారు.

ఉభయ దేశాల ఆర్థిక వ్యవస్థల నిరంతరాభివృద్ధి వైవిధ్యంవల్ల భారత రుమేనియా ఆర్థిక సహకారం విస్తరణకు నూతన అవకాశాలు ఏర్పడినాయని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి-రుమేనియా ప్రధాని హానెస్కూ తమ చర్చలలో పేర్కొనగా చర్చలు ఉభయదేశాల మధ్యగల స్నేహ సంబంధాలకు అనుగుణంగా సమ్యగ్భావం పరస్పరావగాహనల వాతావరణంలో జరిగాయి. ఉభయ దేశాలమధ్య సంబంధాలు అంతర్జాతీయ సమస్యలపై జరిపిన చర్చలలో "ఉభయదేశాలకు ఒకే విధమైన అభిప్రాయాలున్నట్టు వ్యక్తమైనది.

అంతర్జాతీయ వ్యవహారాలలో హింసాత్మకమైన పరిణామాల పట్ల సంతృప్తి వ్యక్తపరుస్తూ అవరిమితంగా మిగతా పోయిన సమస్యలు. సంక్షోభకారక పరిస్థితులపట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రపంచ శాంతిని పరిరక్షించి పటిష్టం చేయడానికి మారుతున్న అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకోసం కృషి చేయాలనే దృఢ సంకల్పాన్ని వారు పునరుద్ఘాటించారు.

ఉభయ దేశాల మధ్య వివిధ స్థాయిలలో సంబంధాలు పటిష్టం చేయడం ఇరువైపు దేశాలలో ఈ రెండు దేశాలు సంయుక్తంగా పరిశ్రమలు నెలకొల్పే అవకాశాల పరిశీలన ప్రాధాన్యాన్ని వారు తమ యత్నాలు పేర్కొన్నారు.

రుమేనియా ప్రధాని భారతదేశ పర్యటన వివిధ విషయాలపై ఆయన జరిపిన చర్చలు "రెండు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల పటిష్టతకు దోహదం చేస్తాయని సంయుక్త ప్రకటన పేర్కొంటున్నది.

ఢిల్లీలో వీడ్కోలు

పర్యటన ముగించిన రుమేనియా ప్రధాని నేడిక్కడ నుంచి మద్రాసుకు బయలుదేరివెళ్ళారు సంప్రదాయం ప్రకారం విమానాశ్రయం వద్ద ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి శ్రీ చవాన్ తదితర ప్రముఖులు వీడ్కోలు చెప్పారు.

నెల్లూరులో పాడిపశువుల కొనుగోలుకు రుణాలు

నిరుపేద మహిళలకు మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, మే 25— రాష్ట్ర శ్రమ-శక్తి సంక్షేమ శాఖ మంత్రిణి శ్రీమతి ఎం.లక్ష్మీదేవి స్థానిక బస్టాండ్‌పాలెం అనుబంధీయ వాడకు చెందిన 35 మంది మహిళలకుపాడి పశువుల కొనుగోలుకు ఒక్కొక్కరికి 800 రూపాయల ఋణంమంజూరు పత్రాలను పంపిణీ చేశారు

ఈ సందర్భంలో శ్రీమతి లక్ష్మీదేవి ప్రసంగిస్తూ, బలహీనవర్గాల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కార్యక్రమాలు కృషి చేస్తున్నారని అన్నారు

నడుపు అధ్యక్షత వహించిన శ్రీ వీరుగు పటాలి రామిరెడ్డి ప్రసంగిస్తూ అనుబంధీయులు తమ పిల్లలను పాఠశాలలకు పంపాలని కోరారు.

పేట్ బ్యాంకు నెల్లూరు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎ శ్రీనివాసులు ప్రసంగిస్తూ [illegible] తీసుకున్నవారు సత్రమార్గంలో [illegible] అన్నారు.

శ్రీమతిలక్ష్మీదేవి అనంతరం శ్రీ పెన్నాల కిరణ్ రమణాబాయి నిర్వహిస్తున్న గ్రంథాలయాన్ని సందర్శించారు తత్పూర్వ ఎ. సి. ఫ్యాక్టరీలోని బాలల గృహానికికూడా ఆమె వెళ్ళారు

వినుకొండలో 21 గుడిసెలు దగ్ధం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వినుకొండ మే 24— వినుకొండ సమీపంలోని ఇందిరా కాలనీలో నేటి ఉదయం సంభవించిన అగ్నిప్రమాదంలో 21 గుడిసెలు కాలిపోయినవి ప్రమాదం స్థలాన్ని సందర్శించి ప్రమాదం బాధితులకు సహాయాన్ని తహసిల్దార్ బాగ్యరావు చేశారు.

కొత్తచౌటపల్లిలో అగ్ని ప్రమాదం

రెండు లక్షల ఆస్తి నష్టం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుడివాడ, మే 24— ఇక్కడికి ఆరు కిలోమీటర్ల దూరంలోని కొత్త చౌటపల్లి గ్రామంలో నేటి మధ్యాహ్నం 12 గంటలకు జరిగిన అగ్నిప్రమాదంలో అయిదు పూరిళ్ళు 12 గడ్డివాములు (300 ఎకరాలలోనివి) ఎనిమిది ఎనుపుల చొప్పున. 186 బస్తాల ధాన్యం బుగ్గిపాలయ్యాయి

గుడివాడ అగ్నిమాపక దళం వెళ్ళి మంటలను అదుపులోనికి తెచ్చారు.

సుమారు రెండులక్షల రూపాయల ఆస్తి నష్టమని అధికారుల అంచనా

ముదినేపల్లి కానిస్టేబుల్ శ్రీ రాజారావుతాలూకు అగ్నిప్రమాదాలను పరామర్శించి వచ్చిన తర్వాత గుడివాడలో పత్రికల వారితో మాట్లాడుతూ అగ్నిబాధితులకు అధికారులు తక్షణ సహాయం చేయాలని కోరినట్టు చెప్పారు. తగినసహాయం వెంటనే అందే అవకాశాలు కూడా ఇస్తారు

గుడివాడ ఆర్ డి ఓ శ్రీ కంటి నారాయణ తహసిల్దారు శ్రీ సత్యనారాయణ ప్రమాద ప్రాంతానికి వెళ్ళి తగిన ఏర్పాటు చేసి వచ్చారు

నిన్న దొండపాడు, కిష్టిపాడు గ్రామాలలో కూడా అగ్ని ప్రమాదాలు జరిగాయి ఒక్కొక్క గడ్డివాము చొప్పున తగులబడిపోయాయి.

గుడివాడలో రాత్రి వేళలో నిన్న పాయంత్రం మరొక అగ్ని ప్రమాదం జరిగినదని ఇంటికి నిప్పంటుకోగా అర్పివేశారు.

రెండు బస్సులు ఢీకొని 23 మందికి గాయాలు

త్రివేంద్రం, మే 24— త్రివేంద్రం జిల్లా అట్టింగల్ వద్ద కేరళ ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థకు చెందిన రెండు బస్సులు ఢీకొనగా 23 మంది గాయపడ్డారు.

ప్రధానమంత్రి సమావేశం

నేడు ఢిల్లీలో ఆర్థిక సమస్యలపై చర్చ

న్యూఢిల్లీ, మే 25— ఆర్థిక సమస్యలపై ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ఒక సమావేశం ఏర్పాటుచేశారు. ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ డి. పి. ధర్, ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎ. సి. పిళ్ళై, ఆర్థిక సలహాదారు శ్రీ ఎ. నరసింహం, ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ ఆర్. కె. ధవన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

నాగా నేషనలిస్టు సంస్థ కాంగ్రెసులో విలీనం

న్యూఢిల్లీ మే 25— నాగాలాండ్ నేషనల్ ఆర్మీ పైకి జేషని మొదు కాంగ్రెసులో విలీనమైంది.

ఎన్.ఎన్.ఓ ప్రెసిడెంట్ శ్రీ హోషికి సీమాను నాగాలాండ్ అడిహాక్ పి. సి. సి అధ్యక్షుడుగా కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీ డి. కె. బరువా నియమించారు.

పరిస్థితి గురించి శ్రీ బరువా ప్రకటన చేస్తూ ఇకపై పార్టీలలోనూ వ్యక్తులు, కాంగ్రెస్‌లో చేరడానికి స్వాగతించబడుతున్నారు.

భూగర్భంలో 1270 కోట్ల టన్నుల ఇంధన వాయువు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మే 25— భూమి పొర సముద్ర తీరంలోని 1270 కోట్ల టన్నుల ఇంధన వాయువు నిల్వలు కలవని. అందులో 620 కోట్ల టన్నులు పెట్రోలు. 1950 కోట్ల ఘనపు మీటర్ల ఇంధన వాయువు వుంటాయని అంచనా వేసినట్టు ఆ రాజ్యసభలో నిన్న ప్రకటించబడింది.

సోవియెట్ నిపుణులు భారతీయ నిపుణులు తగు అంచనా వేసినట్టు పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె. డి మాలవీయ చెప్పారు ఇందులో 150 కోట్ల టన్నుల పెట్రోలు. 15 కోట్ల ఘనపు మీటర్ల ఇంధన వాయువు భూగర్భంలో నుంచి వాడకలోకి తీసుకురావచ్చునని అంచనా వేసినట్



నల్లగొండ జిల్లాలో వెలుగొందుతున్న నూతన పరిశ్రమ

ప్రారంభకులు :
గౌ॥ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా
(ఆంధ్రప్రదేశ్ గవర్నర్)

సభాధ్యక్షులు :
గౌ॥ శ్రీ టి. అంజయ్య
(వాణిజ్యశాఖ మంత్రి)



గడగోజు లక్ష్మయ్య
(మేనేజింగ్ పార్టనర్)

రేపాల లింగయ్య
(ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్)

నల్లగొండ జిల్లాలో సుమారు 200 రైసు మిల్లులు గలవు ఇందు ఉత్పత్తియగు లోడుసుండి నూనెలేయు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్లకు ప్రాజెక్టు నిర్మాణము తలపెట్టిన మిర్యాలగూడెము యువ పారిశ్రామికులను అభినందింపవలసియున్నది.

ది 8-7-1974 వ తేదీన కంపెనీ చట్టము ప్రకారము రిజిష్టర్ చేయబడి 1975 సంవత్సరారంభమున నిర్మాణము మొదలుపెట్టి ది. 26-5-1976 తేదీన ఉత్పత్తికి సిద్ధమగుట ముదావహము.

ఈ ప్రాజెక్టుయందు ప్రతినిత్యము 40 టన్నుల లోడుసుండిగాని 60 టన్నుల జి. యన్. కేకుసుండిగాని నూనె తీయుటకు యంత్రపరికరములు అమర్చబడియున్నవి.

దీని నిర్మాణమునకు సుమారు 35 లక్షరూపాయలు వ్యయపరచబడినవి. యంత్ర పరికరములకు 25 లక్షలు బిల్డింగులకు 8 లక్షలు మరియు రెండు లక్షలు ఇతర విషయములందు వ్యయపరచబడినవి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌వారు ప్రాజెక్టు నిర్మాణమునకు 18.5 లక్షలు ఋణము మంజూరు చేసినారు. కార్పొరేషన్ అధికారులు మరియు సిబ్బంది నిర్వహించు సేవలను ప్రశంసింపవలసియున్నది. వీరికి మా కృతజ్ఞతలు.

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ వారు వ్యాపార నిమిత్తము 23 లక్షలు ఋణము మంజూరుచేసి పారిశ్రామికవృద్ధికి ఎంతగానో దోహదపడుచున్నారు. వీరికి ధన్యవాదములు.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్

ఇండస్ట్రీస్ డిపార్ట్‌మెంటు వారు కావలసిన పర్మిషన్లను మంజూరు చేయుటలో గాని కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన సెంట్రల్ సబ్సిడీ మంజూరు చేయుటలోగాని వీరు చూపించు ఉదారవైఖరి ఎప్పటికి మరువరానిది.

జిల్లా కలెక్టర్ నల్లగొండ

జిల్లాను పారిశ్రామికవంతము చేయవలయునని దృఢ సంకల్పముతో పారిశ్రామికులను ఉత్తేజపరచుచు వారికి కావలసిన సకల సదుపాయములు కల్గించుచున్నారు వీరికినమోవాకములు.

సర్వోటెక్ ఇంజనీయర్స్ (ప్రై) లి, బొంబాయి

మా ప్రాజెక్టును సర్వాంగ సుందరముగా తీర్చిదిద్ది చక్కని యంత్రపరికరములను నమర్చి అతి త్వరలో మా ప్రాజెక్టును పూర్తిచేసినటువంటి M/s సర్వోటెక్ ఇంజనీయర్స్ (ప్రై). లిమిటెడ్ బొంబాయివారికి కృతజ్ఞతలు. వీరు అయిలు పెక్నాలజీలో సాధించిన విజయములు ప్రశంసింపవలసి యున్నది.

ఈప్రాజెక్టు నిర్మాణమునకు అత్యంత శ్రద్ధావహులై నిర్విరామంగా కృషి సలిపిన టి శ్రీ గడిగోజు లక్ష్మయ్య మేనేజింగ్ డైరెక్టర్. మరియు శ్రీ ఎ. కృష్ణమూర్తి P W D. మాజీ రైజర్ గార్కు కంపెనీ ధన్యవాదములు.

మా బోర్డు డైరెక్టర్స్ :

శ్రీ గడగోజు లక్ష్మయ్య (మేనేజింగ్ డైరెక్టర్)
శ్రీ రేపాల లింగయ్య (ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్)
శ్రీ లింగాల నాగభూషణం డైరెక్టర్
శ్రీ గంధం విశ్వనాథం "
శ్రీ రాయపూడి వాసు "

మా బోర్డు డైరెక్టర్స్ మరియు మేనేజింగ్ హోల్డర్స్ అన్ని రంగాల కృషిలో లోడ్పడినారు

సర్వోటెక్ site ఇంజనీర్లు K. ప్రభాకర్ మరియు M. R. P బాబు గార్లు ఎంతోసహనముతో ప్రాజెక్టును అందముగా నిర్మించినందుకువారిని అభినందించుచున్నాము.

భాస్కరరావు అండ్ కో చార్టెడ్ అకౌంటెంట్స్ వారు మా కంపెనీకి చార్టెడ్ అకౌంటెంట్స్‌గా నియుక్తులయి మాకు చక్కని సలహాలనిస్తూ సహకరించినారు. మా జిల్లా కానన సభ్యులు శ్రీ నిమ్మల రాములుగారు, సుమారు యం. కమలమ్మ గారు, శ్రీ ఎ. శ్రీనివాసరావుగారు మరియుమిర్యాలగూడెం కానన సభ్యులైన శ్రీ టి. కృష్ణారెడ్డి గారు, మా జిల్లా మంత్రివర్యులగు శ్రీ టి. పురుషోత్తమరెడ్డిగారు మాకు అవసరమైన సలహాలు సూచనలు అన్ని విధాల సహకరించినారు. వీరికి ధన్యవాదములు.

కృతజ్ఞతలు :

ఎన్నియో కార్యభారములున్నప్పటికి మాయందు ప్రేమ మరి మానవులో మా ప్లాంటు ప్రారంభోత్సవమునకు అంగీకరించిన గౌ॥ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా (ఆంధ్రప్రదేశ్ గవర్నరు) గారికి సభాధ్యక్షులుగా ఉండుటకు ఒప్పుకున్న గౌ॥ శ్రీ టి. అంజయ్య లేబర్ మినిస్టర్ గార్కు మరియు సభా ప్రారంభకులుగా అంగీకరించిన గౌ॥ శ్రీ సి. జగన్నాథరావు గారికి (తెలంగాణా చేనల్ డెవలప్‌మెంటు బోర్డు అధ్యక్షులు) గౌ॥ శ్రీ టి. నాగభూషణం I A S (నల్లగొండ జిల్లా కలెక్టరు) శ్రీ టి. నాగభూషణం I A S నల్లగొండ జిల్లా కలెక్టరుగార్కు మరియు మా ఆహ్వానాన్ని స్వీకరించి ఉపకారం చేసి అందరికీ మా ధన్యవాదములు

— గడగోజు లక్ష్మయ్య
మేనేజింగ్ డైరెక్టర్



సభాప్రారంభకులు :
సి. జగన్నాథరావు L.L.B.
(అధ్యక్షులు: తెలంగాణా ప్రాంతీయ డెవలప్‌మెంటు బోర్డు)

శ్రీ టి. నాగభూషణం I A S
(నల్లగొండ జిల్లా కలెక్టరు)



నాగార్జున సాల్వెంట్ ఆయిల్ ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్

రాయపూడి వాసు
(డైరెక్టర్)



లింగాల నాగభూషణం
(డైరెక్టర్)



గంధం విశ్వనాథం
(డైరెక్టర్)

మిర్యాలగూడెంలో పారిశ్రామికంగా నూతనశకం ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో మా అభినందనలు

గడగోజు లక్ష్మయ్య & సన్స్
టింబర్ మర్చంట్స్ అండ్ కాంట్రాక్టర్స్
కాంట్రాక్టర్లు ఫోను నెం 39
మిర్యాలగూడెం

వీరకృష్ణమూర్తి & కంపెనీ
టింబర్ మర్చంట్ ఫర్నిచర్ కాంట్రాక్టర్లు
నల్లగొండ — ఫోను : 67

వ్యాస్ అండ్ కంపెనీ
కమీషన్ మర్చంట్
ఫోను : 53884
కిషన్‌గంజ్ — హైదరాబాదు

మహేశ్వరి ట్రేడింగ్ కంపెనీ
అండ్ కమీషన్ ఏజెంట్సు
ఫోను: 44314
కిషన్‌గంజ్. — హైదరాబాదు

శకుంతల పిక్చర్ ప్యాలెస్
మిర్యాలగూడెం
ఫోను నెం. 140

రాయపూడి వాసు & కంపెనీ
కమీషన్ ఏజెంట్స్
మిర్యాలగూడెం

గుంటూరు వెంకటేశ్వర్లు అండ్ గౌరు లింగయ్య
కమీషన్ ఏజెంట్స్
మిర్యాలగూడెం

శ్రీనివాసా ట్రేడర్స్
అయిరన్ అండ్ హార్డ్‌వేర్ మర్చంట్స్
మిర్యాలగూడెం
ఫోనులు: H O. 60. B O. 160

తిరుమల బార్
సాగర్‌రోడ్ — మిర్యాలగూడెం
ప్రొ॥ జి. కృష్ణానందం

కుక్కడపు గోపయ్య
మెడికల్ స్టోర్సు
మెయిన్‌రోడ్ — మిర్యాలగూడెం

మిర్యాలగూడెంలో పారిశ్రామికంగా నూతనశకం ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో అభినందనలు

కె. మోహనరాజు
ఆంధ్రజ్యోతి విలేకరి
మిర్యాలగూడెం

మిర్యాలగూడెంలో పారిశ్రామికంగా నూతనశకం ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో మా హృదయపూర్వక శుభాకాంక్షలు

జనప్రియ
యలిగెంట్ టెక్స్‌టైల్స్ షోరూమ్
మిర్యాలగూడెం ఫోన్ నెం: 79

రామా ఫొటో స్టూడియో
మెయిన్‌రోడ్ — మిర్యాలగూడెం
ప్రొ॥ జి. కృష్ణానందం

శ్రీ వెంకటరమణ బాయిల్డ్ రైస్ & గ్రౌండ్‌నట్ ఆయిల్‌మిల్
మేనేజింగ్ పార్టనర్లు, గుంటూరు వెంకయ్య, గంధం విశ్వనాథం
మిర్యాలగూడెం

శ్రీ సీతారామాంజనేయ బాయిల్డ్ రైస్ అండ్ గ్రౌండ్‌నట్ ఆయిల్‌మిల్
మిర్యాలగూడెం ఫోను నెం 28
ప్రొ॥ కొండూరి వీరయ్య అండ్ బ్రదర్స్

కల్వకుంట్ల వెంకటేశ్వర్లు & కంపెనీ
కమీషన్ అండ్ జనరల్ మర్చంట్స్
ఖమ్మం

శ్రీ తిరుమల శ్రీనివాస రైస్ ఫ్లోరు అండ్ గ్రౌండ్‌నట్ ఆయిల్ మిల్
దిర్శించర్ల, హుజూరునగర్ (రా), నల్లగొండ (జిల్లా)
మేనేజింగ్ పార్టనర్లు :
వీరపల్లి చిన అప్పయ్య అండ్ దేవరశెట్టి లింగయ్య

కనకదుర్గా ట్రేడింగ్ కంపెనీ
కంట్రాక్టర్స్: శ్రీనివాసా ఆయిల్ అండ్ రైస్‌మిల్
మిర్యాలగూడెం
మేనేజింగ్ పార్టనర్: మూరం చంద్రయ్య అండ్ బాదనగుండ్ల కృష్ణమూర్తి
ఫోన్ నెం: 116

వేణుగోపాల ట్రేడింగ్ కంపెనీ
కంట్రాక్టర్స్ : లలితా రైస్ మిల్
గ్రెయిన్స్ అండ్ జనరల్ మర్చంట్స్
మిర్యాలగూడెం ఫోన్: 144
మేనేజింగ్ పార్టనర్లు: మంచికొండ రాములు అండ్ గోళ్ళ పురుషోత్తం

శ్రీనివాసా ఆయిల్ & రైస్‌మిల్
షాబునగర్ — మిర్యాలగూడెం
ప్రొ॥ రాయిని రాంమూర్తి ఫోన్: 115

TEL : 378849 - 377968 - 395416
TELEX : 011 - 3503
CABLES : "SERVOTECH"

SERVOTECH
ENGINEERS PVT. LTD.

With Best Compliments on the Occasion of inauguration of

M/s. Nagarjuna Solvent oil Industries (P) Ltd,
MIRYALGUDA, Nalgonda Dist (A. P.)

Specialist in Manufacture of Machinery

Protein, Alcohol, Solvent Extraction, Refining, Vanaspati, Milling, Ground nut feed, Guargum, Caffeine.

మిర్యాలగూడెంలో పారిశ్రామికంగా నూతనశకం ప్రారంభోత్సవం చేస్తున్న సందర్భంలో మా అభినందనలు

కనకదుర్గా రైస్‌మిల్ అండ్ మూరం రాములు అండ్ కంపెనీ
మిర్యాలగూడెం
మేనేజింగ్ పార్టనర్: మూరం వెంకట్రామయ్య ఫోను నెం: 81, 18

కర్లపాటి రామమూర్తి అండ్ కంపెనీ
కొబ్బరికాయల వ్యాపారం అండ్ జనరల్ మర్చంట్స్
మిర్యాలగూడెం ఫోన్ నెం: 65

మద్ది రాములు అండ్ బ్రదర్స్
కిరాణా అండ్ జనరల్ మర్చంట్స్
మిర్యాలగూడెం ఫోన్ నెం: 29

గడగోజు జనార్దనాచారి అండ్ బ్రదర్స్
టింబర్ మర్చంట్స్ అండ్ ఫర్నిచర్ కంట్రాక్టర్స్
మిర్యాలగూడెం ఫోన్ నెం: 54

నీలా పాపయ్య సన్స్
న్యూ టెక్స్‌టైల్స్ షోరూమ్
సాగర్ రోడ్ — మిర్యాలగూడెం

జయ్యా చంద్రశేఖర్
డీలర్: వాచర్ రిపైరింగ్
మిర్యాలగూడెం

అరవింద వస్త్రాలయం
మిర్యాలగూడెం
ప్రొ॥ మిట్టపల్లి గుర్వయ్య ఫోన్: 107

శ్రీ రామకృష్ణా బాయిలు రైస్ అండ్ గ్రౌండ్ నట్ ఆయిల్‌మిల్
మిర్యాలగూడెం
మేనేజింగ్ పార్టనర్లు: గోలి జలరాం, చెటిపోలు పాండురంగయ్య
ఫోన్ 21

పయిడిమర్రి రంగయ్య అండ్ కంపెనీ
మనీ లెండర్స్
గరిడేపల్లి — హుజూర్‌నగర్ (రా)

P. లక్ష్మీనారాయణ
బిల్డింగ్ కంట్రాక్టర్
మిర్యాలగూడెం

కావలెను

ఆంధ్రజ్యోతి రోటరీ ప్రింటింగ్ సెకన్‌లో హెల్పర్స్‌గా పనిచేయుటకు I.T.I. లో టర్నర్, ఫిట్టర్ మెషినిస్ట్‌కోర్సు, సరిఫికెట్స్‌గల అభ్యర్థులు కావలెను. అటివారు తమ దరఖాస్తులు మేనేజరు, ఆంధ్రజ్యోతి, విజయవాడ-10 కు 31-5-76 లోపుగా పంపవలెను

పూర్వానుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

వీలునామా నోటీసు

(Will case No. 2 of 1976)

అమ్మం జిలా మదిన తాలూకా, మాటూరు శివారు పేట కాపురస్తులు (లేటు) మాటూరు నారాయణరావుగారి భార్య శ్రీమతి మాటూరు భద్రమ్మ లోగడ 8-10-76 తేదీన తనచే వ్రాయించబడిన వీలునామా అనంపూర్తిగాను, తనగర్భనావపుసంతానమధ్య తలహములు ఏర్పడి తనకు జరుగవలసిన ఉపయోగములు ఆటంకములు ఏర్పడినందు వల్లనూ సదరు వీలునామానురద్దుచేస్తూ తమ యంత్రమిందిన నిబంధనలనుబట్టి (1) తన పెద్ద కుమారుడు అయిన రామ అప్పారావునకు సి. నెం. 721 లో అతని వీటి పేరిటి రెండు ఎకరముల వీమును, తన మూడవ వారు ఇల్లు నెంబరు 4-9 పురా. టౌన్‌సహా చెందులగునను (2) తన రెండవ కుమారుడు అయిన నాగభూషణరావునకు మాటూరు ఇనాం నెం. లోని నార్లవ వారు ఇంట్ల స్థలము సుమారు 250 చ.గ. రాజవీధివైపు 17 గ. వెడల్పుతోను, మరియు సి. నెం. 701 లో యు 1-18 కుంటలు ఖరీదామి, మరియు సి. నెం. 203/ఆలో యు 2-10 కుంటలు మొత్తకుమామి చెందులగునను. (3) తన తదవారి కుమారుడు అయిన శ్రీ వెంకటేశ్వరరావునకు నగదు బాంకులో రు. 9,000/- లును తన పేరుతో ఇతరులు ప్రాంఇచ్చిన వ్రామిసరినోటు బాంకులో వున్న నగదు అనుపాయాలతోసహా మరియు ప్రస్తుతం నివ్వవున్న 12 బస్తాలవట్లు గిడ్డితోసహా మరియు రు. 3,000/- విలువగల ఇతరత్రి స్థిరపాత్ర నామాను. రెండు బస్తు ఎక్కువ గాదిచెందులగునను (4)రామ అప్పారావుకు ఇచ్చిన వీటిపెంబడి తనమాటుకు సత్యవతికి రు. 1-10 కుంటలు చెందులగునను (5) సత్యవతికి ఇచ్చిన వీటిపెంబడి రు. 10 కుంటలు భూమి వేయవరిపు రాధాకృష్ణమూర్తిగారికి చెందులగునను (6) తన మేనకోడలు కడపారి కోడలు అయిన సావిత్రమతికి రు. 1500/ విలువగల మాము వస్త్రాలు బంగారు వస్తువులు మరియు కిరీవిగారుడల్లా కోటియ్యలలో తన పుటింటి ద్వారా తనకు సంక్రమించిన సుమారు రు. 2,000/- విలువగల మామిడిచెట్లు బూమితోసహా చెందులగునను మరియు 7) రామప్పయ్య చేను అనబడే సి. నెం. 210 మిండ్ల మరియు తన తాలూకు యు 7-00 లోగల వేమిరెడ్డి సత్యనారాయణరెడ్డికి విక్రయించగా శేషించి బాకీవున్న క్రయధనం రు. 200/- వసూలు చేసుకొని ఖరీదుదారు కోరినపుడు ఏ విధమైన పేపీలు పెట్టకుండా రిజిస్టరు చేయవల్సిన బాధ్యత తన పెద్ద కుమారుడు అయిన రామ అప్పారావునకు ఒప్పగించినట్లున్నూ తేది 26-11-1975న ఒక వీలునామాను వ్రాయించి సదరు వీలునామా రిజిస్టరు చేయకుండా తేది 11-12-1975 మాటూరు పేట గ్రామములో చనిపోయినదని చెప్పుచూ, సదరు వీలునామాను 25-5-1976 శ్రీ మాటూరు నాగభూషణరావు రిజిస్టరు చేయించవలసినదిగా కోరుతూ. ఈ కార్యాలయములో దాఖలు చేసినారు "ఇండియన్ రిజిస్ట్రేషన్ ఆక్టు" 41 (2) నిబంధన ప్రకారం సదరు వీలునామా ఉత్పత్తిని గురించి ఈ కార్యాలయములో తేదీ 24-6-1976 నగలు 10-30 గంటలకు విచారణ ప్రారంభము అగును. వీలునామా ఆక్షేపించు కక్షిదారులు స్వయముగాగాని, లేక అధికారముపొందిన ఏజెంటు ద్వారాగాని వాయిదా తేదీనాటికి హాజరుఅయి, తమ ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. అట్టి కక్షిదారులు వాయిదా తేదీకి వారంరోజులు ముందుగా హాజరు అయి పత్రములను సమర్పించుకొనవచ్చును.

(T. Harihara Sarma)
Sub Registrar, Madhira

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10 Editor : Narla Venkateswara Rao
Resident Editor Nandury Ramamohana Rao

రిజిస్టర్‌కాని ఫార్మసిస్టులు మందులు ఇవ్వడంపైని నిషేధం

1980 నుంచి అమలుకు బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ మే 25 — వారు పొందిన అనుమతిని బట్టి ప్రకారం, పార్టు పద్ధతిగా రిజిస్టరు కాని వ్యక్తులు, మందులు ఇవ్వడంపైని నిషేధం రాష్ట్ర ప్రభుత్వాలు తమకు తాముగా తెచ్చిన నిర్ణయించుకొని పక్షంలో 1980 నుంచి అమలులోనికి వస్తుంది

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తేదీ నిర్ణయించకపోవడంవల్ల నిబంధనను మార్పాలిందించారు

ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా 1976 చట్టం క్రింద అధికారాలను వినియోగించడంలో వివరమైతే చట్టం ప్రారంభమైన ఐదేళ్ళ లోపలయిన తర్వాత నిషేధం అమలులో నికి వస్తుంది

సవరణ బిలును లోకసభ నిన్న ఆమోదించింది. అంటు మందు ఆరోగ్య శాఖ సహాయ మంత్రి శ్రీ రాం నివాస్ ప్రసంగిస్తూ ఇటీవలి, మెడికల్ ప్రాక్టీషనర్ మందులు వీటిని మందులు ఇవ్వకానికి కేవలం రిజిస్టరయిన ఫార్మసిస్ట్‌లనే అనుమతించడానికి కారణాలను వివరించారు

ఈ బిల్లును రాజ్యసభ గతంలోని ఆమోదించింది

దేశంలోని 51 సంస్థల నుంచి ఏటా 2722 మంది ఫార్మసీకోర్సులలోనికి చేరుతూ తీసుకుంటున్నారని మంత్రి చెప్పారు వీరిగాక 28 ఇతర సంస్థల నుంచి మరో 700 మంది ఫార్మసీ డిగ్రీలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు

జగ్గయ్యపేట సమీపాన రెండు లారీల డీ

ఒకరి మృతి: నల్గొండకి గాయాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, మే 25— అనుమంచి పల్లి నుంచి విజయవాడకు ధాన్యం తీసుకు వస్తున్న లారీ హైదరాబాద్ వెళుతున్న లారీలో మోత నాయంత్రం ఇక్కడికు సమీపంలోని ఓల్లాల్లు, తీపువరం గట్టుల మధ్య ఢీకొనగా ఒక వ్యక్తి మరణించాడు. మరి నలుగురికి స్వల్పగాయాలు తగిలాయి.

లారీ డ్రైవర్ పగడాల సుబ్బయ్య (30) గుంటూరు ఆస్పత్రిలో మరణించాడు. మరి ఒక డ్రైవర్, ఇద్దరు క్లీనర్లు, ఒక పయాణికుడు స్థానిక ప్రభుత్వం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు

భారతీయ సంస్కృతికి డాక్టర్ సర్వేపల్లి సేవ

ఉపరాష్ట్రపతి ప్రశంస

న్యూఢిల్లీ మే 25-భారతీయ సంస్కృతికి, ప్రత్యేకించి మతానికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చేసిన సేవలను ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి నిన్న శ్లాఘించారు

తన రచనల ద్వారా, ప్రసంగాల ద్వారా డాక్టర్ రాధాకృష్ణన్ భారతీయులలో చైతన్యాన్ని రగుల్గొల్పారని అయన అన్నారు అటువంటి అయన పరిపాలనలో అరవిందుడు గాంధి నెహ్రూలతో సమాన స్థానంలో పుట్టగిన వారన్నారు

పాఠశాలనుంచి పెంచవలసిన మరొక పత్రిక "భారతీయ విద్యాభవన్" డాక్టర్ రాధాకృష్ణన్ పై ప్రచురించిన ప్రత్యేక సంచిక ఆవిష్కరణను తమ నివాస భవనంవద్ద ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ శ్రీ జట్టి ఈ విషయం చెప్పారు

రాష్ట్రపతి సంపాదకుడు శ్రీ అనుపమ్ జా ఉపరాష్ట్రపతికి న్యాయం చెప్పారు

రోగి దేహ స్థితిని కనుగొనే అపూర్వ పరికరం

న్యూఢిల్లీ, మే 25— రోగి శరీరంలో ఏభాగాలు ఎలా వుంటి ఏకకాలంలో దూరంనుంచి తెలుసుకునే పరికరాన్ని బండీపూర్‌లోని వైజ్ఞానిక పరికరాల కేంద్రపరిశోధకులు కనుగొన్నట్లు వైస్సు రిపోర్టర్ పత్రిక వ్రాసింది

వివక్కర పరిస్థితిలో వున్న రోగి ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, ఉష్ణోగ్రత గుండె ఎలా కొట్టుకొంటున్నది రక్తపోటుఎంత వున్నది, (క్రిస్టోలిక్, డయాస్టాలిక్) ఈ ఆరు లక్షణాలను ఏక కాలంలో నిరంతరంగా ఈ పరికరం నమోదు చేస్తుంది.

ఈ పరికరాన్ని రోగి బెడ్ మీద అమర్చుతారు ఒక రోగి లేదా ఏకకాలంలో అయిదు రోగుల పరిస్థితిని ఈ పరికరం నమోదుచేస్తుంది.

జాతీయ వ్యాయామ క్రీడలలో ఆంధ్రప్రదేశ్‌కు 2 పతకాలు

అగర్తలా మే 25— ఇక్కడ జరిగిన అఖిల భారత 18వ జూనియర్ వ్యాయామ క్రీడల చాంపియన్‌షిప్ పోటీలో ఆంధ్రప్రదేశ్ మొత్తం రెండు పతకాలు లభించాయి

ఒక రజత పతకం ఒక కాంస్య పతకం లభించాయి 66 పతకాలతో ఢిల్లీ ప్రథమ స్థానం 34 పతకాలతో పశ్చిమ బెంగాల్ ద్వితీయ స్థానం సంపాదించాయి

మణిపూర్ 13 పతకాలతో తృతీయ స్థానంలో వుంది

నాగ్‌జి ట్రోఫీ పోటీలో హైదరాబాద్ ఓటమి

నాగ్‌జి మెమోరియల్ ట్రోఫీలో ఎస్వారాజే ఎ.టి మిల్స్ కె పరాజయం చవిచూసింది

నిన్న రాత్రంతా జరిగిన ప్రదర్శనలో హైదరాబాద్ ఎలెవన్ జట్టును ఓడించి కడపటి వార్తలు అందేసరికి ఆధిక్యంలో వున్నది

క్రికెటర్ శిఖరంనుంచి మరొక బ్యాంకు స్కాయింగ్

న్యూఢిల్లీ, మే 25— క్రికెటర్ సునీల్ మరొక జట్టు ధరి ఆక్కడినుంచి ఈ నెల 20వ తేదీన ప్రధాన స్థావరానికి విజయవంతంగా స్కాయింగ్ జరిపింది పౌర విమానయాన శాఖ స్టేట్ మంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ అందిన వర్తమానం వల్ల తెలుస్తున్నది

ఫుట్‌బాల్ పోటీలో భారత జట్టుపై థాయ్‌లాండ్ గెలుపు

ఆగ్రా మే 25 — నిన్న ఇక్కడి భారత థాయ్‌లాండ్ మహిళా జట్టు మధ్య జరిగిన ఫుట్‌బాల్ మొదటి టెస్ట్ పోటీలో థాయ్‌లాండ్ జట్టు విజయం సాధించింది.

థాయ్ జట్టు అయిదు గోల్సు చేయగా, భారత జట్టు ఒక్కటి కూడా చేయలేదు

దక్షిణ మండలం బ్రిడ్జ్ ఛాంపియన్‌షిప్

హుబ్లి మే 25— దక్షిణ మండలం బ్రిడ్జ్ ఛాంపియన్‌షిప్ పోటీలో హైదరాబాద్‌కు చెందిన కమలాకర్ 'ఎ' జట్టు రెండు ఆటలలో 40 పాయింట్లు సాధించింది.

వెస్టిండీస్ జట్టుచే 2 వికెట్లకు 73

లండన్, మే 25 — ఎమ్. సి. సి. వెస్టిండీస్‌ల మధ్య ఇక్కడి జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ పోటీలో నిన్న రెండవ రోజు ఆట ముగిసేసరికి వెస్టిండీస్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో రెండు వికెట్లు నష్టానికి 73 పరుగులు చేసింది

మొదటి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ ఎమ్. సి. సి. పై 64 పరుగుల ఆధిక్యత సంపాదించింది

వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్ 9 వికెట్ల నష్టానికి 251 పరుగులతో డిక్లేర్ రెండవ ఇన్నింగ్స్‌లో 2 వికెట్లకు 73

బెంగుళూరు సమీపంలో 27 నుంచి ఫుట్‌బాల్ పోటీలు

బెంగుళూరు, మే 25— అఖిల భారత ఫుట్‌బాల్ పోటీలు ఈ నెల 27నుంచి 30 వరకు ఇక్కడికు సమీపంలోని నెలమంగళలో జరుగుతాయి

ఈ పోటీలలో హైదరాబాద్ పోలీస్ జట్టు పాల్గొంటుంది

ఆకాశవాణి

గురువారం, మే 27

విజయవాడ

ఉ॥ 7.45 దివ్యజ్యోతి స్తోత్రాలాపనం రచన. ఇంద్రగంటి శ్రీకాంతశర్మ 8.30 మిమ్మల్ని కె రాయయ్య: నాన్న స్వరం మా॥ 11.45 చిత్రలహరి 12—00 మిమ్మల్ని కె రాయయ్య: నాన్న స్వరం సా॥8-00 బాకీ లోకం-నాటిక రచన: పి. వి. రమణ, 9.15 ఎ పెక్ ఉరావు ప్రసంగం 9.30 ఆకాశవాణి వార్షిక బహుమతి పొందిన నాటకాలకు తెలుగు అనువరణ

హైదరాబాద్—ఎ

ఉ॥ 8.30 ఎం. వేణుగోపాల్: నాదస్వరం మా॥ 1—00 చిత్రసీమ సా॥ 5.40 వి. వి. రావుగారి వి. లక్ష్మణరావు; గాయకుడు

కడప

ఉ॥ 6-40 సుప్రభాతం: వీహెచ్. మెలోడీస్ 7-30 తిరుపతి వి. ముద్దుకృష్ణయ్య: నాదం 8-00 మా॥ 7-15 మెట్టు వీటిపంటగా ఐ. ఎల్. 8 పరికరం—పర్సనల్ టెలిగ్రాఫ్ సిస్టమ్, పశుపతి రైతులు, 8—15 స్వీయ పరిచయం— ఎం. వి. నారాయణశర్మ. ఎస్. కె. ఆర్. సాహెల్.

మద్రాసు — బి

ఉ॥ 7.25 ఆర్. వి. సుబ్బన్న: వయోలిన్ మా॥ 12—40 వాద్యసంగీతం. 1—30 నెహ్రూజీ దృష్టిలో భారతీయ మహిళ పూర్వరంగ సమర్పణ ఎం. ఎం. మంగళాంబాల సా॥ 6-00 పాశ్చాత్య సంగీతం.





చీకట్లైనప్పుడు దీపం వెలిగించుకోవాలి! మనిషికి ఆశే దీపం! ఆశను వెలిగించుకుంటే చీకటే వుండదు!!